

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 223 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 21 డిసెంబర్ 2025 | వెల : 4/-




## టీఎంసీ సంరక్షణలో చొరబాటుదారులు

- విరుచుకుపడిన మోదీ..
- పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుంది
- అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయి
- చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది
- పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుంది



## ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోంది

- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ
- దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసింది
- అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచింది

# ఎమ్మెల్యేలకు రేవంత్ క్లాస్

### పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్..

### 18 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం



- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం
- ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్న అధిష్ఠానం
- రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారు

హైదరాబాద్‌ల

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు దాదాపు విజయం సాధించారు. అయితే, పంచాయతీ ఎన్నికలపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలకు పీసీసీ క్లాస్ - మిగతా 3లో

# ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు

- పబ్లిక్ మీటింగ్‌లపై రేపు నిర్ణయం..
- కేటీఆర్ కీలక ప్రకటన
- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ మొదలవుతుంది
- రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది
- కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే ప్రెస్‌మీట్ పెట్టి బీఆర్ఎస్‌లోనే ఉన్నామనడం పెద్ద కామెడీ
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేను ఫెయిల్ కాలేదు
- తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాకనే 32 జిల్లా పరిషత్, 136 మున్సిపాలిటీలను గెలిచాం

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు.. నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని అన్నారు. రేవంత్ ఇంట్లో ఉన్న మహిళలు, పిల్లలు, మనువడి గురించి మాట్లాడనని తెలిపారు. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబసభ్యుల విషయంలో చిల్లర రాజకీయాలు - మిగతా 3లో



## వారణాసి రోప్‌వే పనులపై స్విస్ రాయబారి ప్రశంసలు

- వారణాసి రోప్‌వే ప్రాజెక్టును పరిశీలించిన స్విస్ రాయబారి
- డిసెంబర్ 31 నాటికి 5 స్టేషన్ల నిర్మాణం పూర్తి చేయాలని యూపీ సర్కార్ ఆదేశం
- దేశంలోనే మొట్టమొదటి ప్రజా రవాణా రోప్‌వేగా గుర్తింపు
- 45 నిమిషాల ప్రయాణం ఇక కేవలం 15 నిమిషాలకు తగ్గింపు
- స్విస్ టెక్నాలజీతో రూ.815 కోట్లకు పైగా వ్యయంతో నిర్మాణం
- ఈ రోప్ వే ప్రాజెక్టు నిర్మాణం జరుపుతున్న తెలుగు సంస్థ విశ్వ సముద్ర ఇంజినీరింగ్

# రిపోర్ట్ ఇవ్వాల్సిందే

- తెలంగాణ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు
- మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందే
- గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ ఇవ్వనున్నారు
- ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు.. ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు




హైదరాబాద్

వైద్య, విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ ఇవ్వనున్నారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు.. ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు - మిగతా 3లో




### ఈ విధమైన అధికారం ఏ ఒక్క దేశానికీ పరిమితం కాదు...

## దీనిని ఆ దేశాలు గుర్తించాలి

- శక్తిమంత దేశమైనా సరే తన ఇష్టాలను ఇతరులపై రుద్దవద్దన్న జైశంకర్
- ప్రపంచీకరణ, మన ఆలోచన, పని విధానాల్లో ఎన్నో మార్పులు తీసుకు వచ్చిందన్న కేంద్రమంత్రి
- పుణేలో సింబయోసిస్ ఇంటర్నేషనల్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ప్రసంగం

### త్వరలో మావోయిస్టు రహిత

## రాష్ట్రంగా తెలంగాణ



- మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతూ.. త్వరలో పూర్తిగా అంతమవుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.
- ప్రస్తుతం మావోయిస్టుల్లో తెలంగాణకు చెందినవారు 54 మంది మాత్రమే ఉన్నారు
- పోలీసు రికార్డుల ప్రకారం కేవలం 21 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు

హైదరాబాద్

తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం బలహీనపడుతూ.. త్వరలో పూర్తిగా అంతమవుతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 2025లో ఇప్పటివరకు 509 మంది మావోయిస్టు కేడర్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 2 సెంట్రల్ కమిటీ సభ్యులు, 11 రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారు. తాజాగా డిసెంబర్ 19న 41 మంది మావోయిస్టులు (వీరిలో ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్ నుంచి) డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలతో సహా లొంగిపోయారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో తెలంగాణకు చెందినవారు 54 మంది మాత్రమే ఉన్నారు. పోలీసు రికార్డుల ప్రకారం కేవలం 21 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారు. వీరిలో ఐదుగురు సెంట్రల్ కమిటీ, 8 మంది - మిగతా 3లో



## సరైన సమయంలో నన్ను, సిద్ధరామయ్యను పిలుస్తామన్నారు

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవిపై మళ్లీ రాజుకున్న వివాదం
- ఈ విషయం అధిష్ఠానం చేతుల్లో ఉందన్న డీకే శివకుమార్
- అధికారిక పనుల నిమిత్తం మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్న డీకేశ్

# పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు

- తర్జనభర్జన పడుతున్న కొత్త సర్పంచులు
- ఆదిలాబాద్ జిల్లాలోని పంచాయతీల ఖజానా ఖాళీ
- రూ.11 కోట్ల మేర బిల్లులు పెండింగ్
- కొత్త సర్పంచులకు ఎదురవనున్న అసలు పరీక్ష
- కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులతో ప్రధాన ఆదాయం



హైదరాబాద్

తెలంగాణలో ఎన్నిక అయిన పంచాయతీ పాలకవర్గం ఈ నెల 22న కొలువుదీరనుంది. కొన్ని జిల్లాల్లోని పంచాయతీల ఖజానా ఖాళీగా ఉండటంతో కొత్త సర్పంచులు తర్జనభర్జన పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అభివృద్ధిపై నూతన పాలకులపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఐతే పంచాయతీల ఖజానా లేకపోవడంతో పనులు ఎలా చేయాలనే ఆందోళన కొత్త సర్పంచుల్లో నెలకొంది. ఇప్పటికే గత సర్పంచులు చేసిన పనులకు సంబంధించి రూ.11 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులతో పాటు ఉపాధి హామీ పథకం, సాధారణ, పన్నుల వసూలు తదితర నిధులే ప్రధాన ఆదాయం. ఉద్యోగుల - మిగతా 3లో

# విద్యార్థి నీళ్లపై ఎస్ఓ వేధింపులు






**చెప్పినట్టు వింటేనే పాఠశాలలో చదవాలి..**
**పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్న ఎస్ఓ..**
**రామాయంపేటలో ఎస్వో నిర్వాకం..**
**ఎస్వో వ్యవహారంపై తల్లిదండ్రుల ఆగ్రహం..**

**రామాయంపేట, డిసెంబర్ 20 (సూర్య రేఖ)** విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు అన్ని రంగాల్లో ఆరితేరేలా చూడాల్సిన అధికారులు వారిని వేధింపులకు గురి చేస్తున్న ఘటన మెదక్ జిల్లా రామాయంపేటలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో నెలకొంది. నిజాంపేట మండలానికి చెందిన పాఠశాల విద్యార్థులు అక్కడ వసతి లేకపోవడంతో రామాయంపేటలో నిర్వహిస్తున్నారు. కస్తూర్బా పాఠశాల ఎస్వో రాణి విద్యార్థినీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినీలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గతనెల 19న ఉత్తరప్రదేశ్‌లోని జాంబేరిలో జాతీయ స్థాయిలో నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యక్రమానికి రామాయంపేటలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థినీలు వెళ్ళారు. సాంస్కృతిక కార్యక్రమంలో ప్రథమ బహుమతి గెలుపొందారు. అక్కడి నుండి విద్యార్థినీలు, ఉపాధ్యాయ బృందం అయోధ్య రామమందిరాన్ని దర్శించుకున్నారు. అయితే విద్యార్థినీలంతా జాంజేరి వెళ్ళి వచ్చిన తర్వాత ఎస్వో రాణి వేధింపులకు గురి చేస్తున్నారని పలువురు విద్యార్థినీలు ఆరోపించారు. చేతులకు దేవుని కంకణాలు కట్టుకొని వస్తే తీసివేయాలని, చెవులకు రింగులు పెట్టుకుంటే సోకులు పడుతున్నారా అంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. అనారోగ్య సమస్యలు ఏర్పడితే అబద్దాలు చెబుతున్నారని, టీసీ ఇచ్చి పంపిస్తానని ఇష్టముంటే ఉండండి లేకుంటే వెళ్ళిపోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమ తల్లిదండ్రులు వచ్చి చెప్పినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థినీల తల్లిదండ్రులు ఆరోపించారు. ఎస్వో రాణి నియంతలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ఎవరైనా చనిపోతే వీడియో కాల్ చేసి శవాన్ని చూపిస్తేనే విద్యార్థులను పంపిస్తున్నారని, తల్లిదండ్రులు చెప్పినా కూడా వినడం లేదని వాపోయారు.

**సామానులు మోసిన విద్యార్థినీలు...**

కస్తూర్బా పాఠశాలలో బీరువాలు, ఇతరత్రా సామానులు రాగా వాటిని విద్యార్థినీలచే మోయించారని పలువురు విద్యార్థినీలు, తల్లిదండ్రులు ఆరోపించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బరువైన సామానులు మోయించడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో తమ పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గదిలో సామాన్లతో పాటు 75 మంది పడుకోవాల్సి వస్తుందన్నారు. పేరెంట్స్ సమావేశం అని చెప్పి ఎస్వో హాజరుకాలేదని, డీఈవో కార్యాలయానికి వెళ్ళానని తప్పించుకున్నారని తెలిపారు. విద్యార్థినీలను ఇష్టమొచ్చినట్లు దూషించడమే కాకుండా బట్టలు ఆరబెట్టడానికి భవనం పైకి వెళ్తే అసభ్యకరంగా మాట్లాడుతున్నారని విద్యార్థినీలు వాపోయారు.

**ఆరోపణలో నిజం లేదు...**

**రాణి, ఎస్వో, కస్తూర్బా పాఠశాల, రామాయంపేట**

విద్యార్థినీలు ఆరోపించిన దాంట్లో వాస్తవం లేదు. తాను ఏనాడు దురుసుగా ప్రవర్తించలేదు. కొంతమంది కావాలని ఆరోపణలు చేస్తున్నారు. చేతులకు కంకణాలు, చెవి రింగులు తీయమని ఏనాడు చెప్పలేదు. జాంబేరి వెళ్ళి వచ్చిన తర్వాత కనీసం తనతో మాట్లాడలేదని, బహుమతి గెలుపొందిన విషయం కూడా చెప్పలేదు. వెంట వెళ్ళిన ఉపాధ్యాయులు కూడా చెప్పలేదు. విద్యార్థినీలచే సామానులు మోయించలేదు. డీఈవో కార్యాలయంలో పని ఉన్నందున పేరెంట్స్ సమావేశం నిర్వహించలేదు.

# గుర్తింపు కాలపరిమితి 2సంవత్సరాలు ముగుస్తున్నా కార్మిక సమస్యలకు పరిష్కారం ఏది.?

**సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్**

**మందమర్రి,డిసెంబర్ 20(సూర్యరేఖ)** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి రెండు సంవత్సరాల కాల పరిమితి ఈ నెలతో ముగియవస్తున్నా ఇప్పటివరకు మేనిఫెస్టోలోని ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్ విమర్శించారు. ఏరియాలోని కాసిపేట 2గనిపై శనివారం ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ...ఏదైనా యాజమాన్యం సర్క్యులర్ ఇస్తే మేము మాట్లాడామని గొప్పలు చెప్పే గుర్తింపు సంఘం,సర్కార్ సంఘంల రెండు సంవత్సరాల కాలపరిమితి ముగుస్తున్న ఇప్పటివరకు సింగరేణి కార్మికులకు సొంతింటి కల గాని,పెర్క్స్ మీద ఆధాయపన్ను మినహాయింపు గాని,మారు పేరుల సమస్య గాని,చివరకు వడ్డీ లేని రుణం 20 లక్షలకు పెంచుతామన్న హామీ అమలులో విఫలమయ్యారని,దీర్ఘకాలిక సమస్యల మీద యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తింపు సంఘం,ప్రభుత్వానికి నివేదిస్తున్నామని సర్కార్ సంఘం చెపుతూ ఫోటోలు దిగుతూ సానుకూలతలు వ్యక్తం చేశారంటూ కార్మికులను మభ్యపెట్టుతూ రెండు సంవత్సరాల కాలం గడిపారని మండిపడ్డారు.దసరా పండుగ సెలవును మార్చలేకపోయారని,ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వకున్నా యాజమాన్యంపై ఒత్తిడి చేయలేకపోయారని చివరకు సమయానికి ఇచ్చే గరం కోట్లు,నాణ్యమైన బూట్లకు సైతం ఇప్పిస్తామని చెప్పు ఇప్పించలేక వినతి పత్రాలకే పరిమితమయ్యారని ఆరోపించారు.ఇప్పటికైనా కార్మిక సమస్యల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే కార్మిక



సమస్యలను కాలపరిమితి ముగిసేలోపు పరిష్కరించాలని,లేదంటే ఎన్నికల్లో కార్మికులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. యధావిధిగా మెడికల్ బోర్డు నిర్వహించడానికి స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి ఒప్పించామని,150 మస్టర్ల సర్కులర్ పై ఎలాంటి ఒత్తిడి లేకుండా మాట్లాడమని గొప్పలు చెప్పిన గుర్తింపు సంఘం మాటలు ఎంత వరకు అమలు అయ్యాయో కార్మికులకు చెప్పాలని అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.

# గతంలో మాదిరిగానే ఈ యేడు కూడా సింగరేణిడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**నామమాత్రపు వేడుకలను బహిష్కరించిన ఏఐటియూసి**
**వేడుకలకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలి..**
**ఏఐటియూసి నాయకులు**

**మందమర్రి,డిసెంబర్20(సూర్యరేఖ)**సింగరేణి వ్యాప్తంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న ఆనవాయితీగా నిర్వహిస్తున్న సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఈ యేడు కూడా యధాతధంగా కొనసాగించాలని,సింగరేణి దినోత్సవాన్ని నామమాత్రంగా జరపాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా గుర్తింపు సంఘం ఎఐటీయుసీ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలను బహిష్కరిస్తున్నామని ఏఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ,బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్,లు స్పష్టం చేశారు.స్థానిక యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...సింగరేణిలో సంస్థ ఆవిర్భావ వేడుకలను సింగరేణి విస్తరించి ఉన్న ఏరియాలతో పాటు కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించేవారని ఈ సంవత్సరం వేడుకలను జీఎం కార్యాలయానికే పరిమితం చేసి కార్మికుల మనోభావాలను సింగరేణి యాజమాన్యం దెబ్బతీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా ఆదుకోవాల్సింది పోయి దివాలా తీసే విదంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి ఉన్న 45వేల కోట్లు బకాయిలను చెల్లించకుండా జాప్యం చేస్తుందని విమర్శించారు. ఫుట్బాల్ ఆటల పోటీలకు10కోట్లు సింగరేణి నిధులను ఖర్చు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సింగరేణి డేను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గతంలో మాదిరిగానే వైభవంగా వేడుకలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.ధార దత్తం చేస్తూ సింగరేణి సంస్థను దివాలా తీస్తూ సింగరేణి ఆవిర్భావ వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించడాన్ని




వ్యతిరేకిస్తూ తమ సంఘం ఆధ్వర్యంలో సింగరేణి దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తున్నామని వారు స్పష్టం చేశారు.వేడుకలకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, ఆర్కేపి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య,బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, నాయకులు టేకుమట్ల తిరుపతి,ఎగ్గేటి రాజేశ్వర్ రావు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,సాధనవేణి ప్రభాకర్ పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,హరి, రామకృష్ణ,కలువల శ్రీనివాస్,ప్రేమ్ లాల్,మాదాసు వేణు,మేకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పణ..



**బెల్లంపల్లి,డిసెంబర్20(సూర్యరేఖ)** హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తి 814వ ఉర్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్‌ను సమర్పించారు.అజ్మీర్ షరీఫ్ దర్గా ఆధ్యాత్మికత, సామాజిక సామరస్యం,ప్రేమ,సోదరభావాలకు ప్రతీకగా నిలుస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ చాదర్ సమర్పణ కార్యక్రమం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మహమ్మద్ షబ్బీర్ అలీ,ఎంపీ పోరిక బలరాం నాయక్,పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.అలాగే తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సంఘం ఉపాధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ,తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ అఫ్జల్ ఖాద్రీ పాషా బియాబని,వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ,మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ఇతర ముస్లిం మైనారిటీ నాయకులు హాజరయ్యారు.

## అందుగులపేట గ్రామ సర్పంచ్ ముత్యం రమ-రాజేష్, లకు చిరుసత్కారం..



**మందమర్రి,డిసెంబర్20(సూర్యరేఖ)**మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఘన విజయం సాధించిన ముత్యం రమ-రాజేష్,లను విహెచ్పిఎస్ నాయకులు చిరు సత్కారం చేశారు.శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం సర్పంచ్ రమ మాట్లాడుతూ...ప్రజలు తనపై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించారని, గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కదారి జీవన్ కుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజేష్,విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు ఇందూరు రమేష్,బొద్దుల బుచ్చిరాజం తదితరులు పాల్గొన్నారు

## 2026లో 12 కోట్ల మంది ప్రయాణిస్తారు

త్వరలో కార్యకలాపాలు ప్రారంభిం చనున్న నవీ ముంబయి విమానాశ్ర యం సహా తమ ఎనిమిది విమానా శ్రయాల్లో వచ్చే ఏడాది 12 కోట్ల మంది ప్రయాణిస్తారని అదానీ ఎయిర్‌పోర్ట్స్ అంచనా వేస్తోంది. నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ డిసెంబరు 25న ప్రారంభం కానున్న నేపథ్యంలో అదానీ ఎయిర్‌పోర్ట్ హెూల్డింగ్స్ (ఏఏహెచ్ఎల్) డైరెక్టర్ జీత్ అదానీ పీటీఐతో మాట్లాడారు. విదేశాల్లో ఆస్తుల కొనుగోళ్లను పరిశీలించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా అన్నారు. దేశీయ మార్కెట్‌పైనే ప్రస్తుతం దృష్టి సారించినట్లు వివరించారు. 'గతేడాది 8-9 కోట్ల మంది ప్రయాణికులు ఏడు విమానాశ్రయాల నుంచి తమ గమ్యస్థానాలకు చేర్చాయి. ఈ ఏడాది 10 కోట్లకు చేరొచ్చు. వచ్చే ఏడాది నవీ ముంబయి విమానాశ్రయం వల్ల ఈ సంఖ్య 12 కోట్లకు చేరుతుంద'ని చెప్పుకొచ్చాయి. ప్రస్తుతం ఏఏహెచ్ఎల్ చేతిలో ముంబయి, అహ్మదాబాద్, తిరువనంతపురం, జైపుర్, లఖ్‌నవూ, గువాహటి, మంగళూరు విమానాశ్రయాలున్నాయి. ఈ ఏడాది అక్టోబరులో ప్రదాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఈ నెల 25న వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించనుంది.

## 2030 నాటికి 50 లక్షల మందికి శిక్షణ

నూతన సాంకేతిక పరిజ్ఞానానికి అవసరమైన నైపుణ్యం కల మానవ వనరులను తయారు చేయటం కోసం అమెరికా టెక్ కంపెనీ ఐబీఎం భారీ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు అమలు చేయనుంది. 2030 నాటికి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్‌లో 50 లక్షల మందికి శిక్షణ ఇవ్వనుంది. 'ఐబీఎం స్కిల్స్‌బిల్డ్' కింద ఈ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనివల్ల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, అదే సమయంలో వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కల మానవ వనరులు లభిస్తాయని పేర్కొంది. దీని కోసం స్కూళ్లు, యూనివర్సిటీలు, ఒకేషనల్ విద్యా సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు వివరించింది. ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ) సహకారంతో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, హ్యాకథాన్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించింది. 'నవతరం సాంకేతికతల్లో నైపుణ్యాలు, పోటీతత్వాన్ని కలిగి ఉండటం ఎంతో అవసరం. ఏ కొద్ది మందికో ఇవి చేరువ అయితే సరిపోదు. యువతను ఇందుకు సన్నద్ధం చేయటం ద్వారా దేశ సత్వర వృద్ధిలో భాగస్వామి కావాలని అనుకుంటున్నాం' అని ఐబీఎం ఇండియా చైర్మన్ అండ్ సీఈఓ అర్వింద్ కృష్ణ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు





**ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ బలోపేతానికి శ్రమించాలి..**
**రాష్ట్ర పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**మణికొండ,డిసెంబర్20(సూర్య రేఖ) :**ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని,బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అవకతవకలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి శ్రమించాలని రాష్ట్ర పార్టీ యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.మణికొండ బిఆర్ఎస్ పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల,నాయకుల అభిమానుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కార్యకర్తలు అభిమానులకు దిశ నిర్దేశం చేశారు.మణికొండ మున్సిపాలిటీ ప్రస్తుతానికి రెండు డివిజన్ లుగా విడిపోయి, రాబోయే రోజుల్లో మూడు లేదా నాలుగు డివిజనులు అయినా ఎలాంటి భేదాలు భావాలు లేకుండా అందరూ కలసికట్టుగా ముందుకు సాగుతూ గులాబీ జెండా ఎగురవేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలల్లో డబ్బులకు లొంగకుండా ఎరు దాటేదాక ఓడ మల్లన్న,ఏరు దాటినాక బోడ మల్లన్న అన్న చందాన ఉండే వారికి,పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారే వారిని అసలు ప్రోత్సహించవద్దన్నారు.ప్రస్తుత శాసన సభ్యుడు ఏ పార్టీలో మనుగడ కొనసాగిస్తున్నాడో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానిక కార్యకర్తలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ,గత మున్సిపాలిటీ ఎన్నికలలో నాయకత్వ లోపం వల్ల ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా 20 వార్డులు మనవే అనుకోని సామూహిక పట్టుదలతో పోటీ చేయని కారణముగా,లోగుట్టు పెరుమల్లాకే తెలుసు లాగా మన వాళ్ళు మన వాళ్ళనే ఓడించడం జరిగిందన్నారు.అలా కాకుండా రాబోయే ఎన్నికలలో కష్ట సుఖాలకు,మనస్పర్థలకు తావు లేకుండా కలసి కట్టుగా పనిచేస్తూ విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు.చర్చల సందర్భంగా గతములో నమోదు అయిన 100 ఓటర్లలో 48 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని అన్నారు.మిగిలిన 52 శాతం ఓటర్లను కలసి వారిని ప్రభావితపరుస్తూ పార్టీ పట్ల విశ్వాసం కలిగించాలని,రెండు లక్షలకు పై చిలుకు జనాభా కలిగి ఉన్నా కేవలం 90 వేలు మాత్రమే ఓటరుగా నమోదు అయ్యారన్నారు.కావున మిగిలిన ప్రజలను కలసి వారిని ఓటర్లుగా నమోదు చేయడం వంటి కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొనడం సందర్భంగా పార్టీ నాయకుడు చిన్నపాగ హుస్సేన్ దేవరకద్ర నియోజకవర్గ అడ్డాకుల మండలం ముత్యాలంపల్లి గ్రామ నాలుగో వార్డ్ మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సన్మానించారు.అనంతరం స్థానిక హీరు సింగ్ ఆధ్వర్యంలో వారి స్నేహ బృందం బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,లను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్,లు





**రాజేంద్రనగర్,డిసెంబర్20(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాంపల్లి బీజేపీ పార్టీ ఆఫీసులో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ తో కలిసి కేంద్రం బొగ్గు గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ల చేతులమీదుగా నూతన సర్పంచులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపి,వారిని అభినందించారు.పార్టీపై ఉన్న నమ్మకంతో గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి,అదే విధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.జి.కిషన్ రెడ్డి సర్పంచ్లకు సూచిస్తూ పలు విలువైన సూచనలు సలహాలు వారికి తెలిపారు.రాష్ట్రంలో బీజేపీ పార్టీకి ఆదరణ పెరుగుతుందని,2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సూర్య రేఖ న్యూస్ ఎఫెక్ట్





**హాస్టల్ వదిలేసి రాత్రికి రాత్రి పారిపోయిన సృజన్**
**లిజన్నారంలో లక్షల రూపాయల బాకీ చేసి చేతులెత్తేసిన సృజన్**
**లిఅతని తప్పులను తిరిగి ప్రశ్నిస్తే ఎస్సీ, ఎస్టీ పరువు నష్ట ధావన్ కేసు అంటూ బెదిరింపులకు దిగుతున్నాడని ఆరోపణలు**
**లిఎట్టకేలకు హాస్టల్ పిల్లలను హాస్టల్ లో వదిలి పారిపోయిన వార్డెన్**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,డిసెంబర్20 (సూర్య రేఖ) :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలోని ఓ హాస్టల్ నిర్వహిస్తున్నామని బోర్డు పెట్టి కొంతమంది పిల్లలను చేర్చుకొని ఎలాంటి అనుమతులు వసతులు లేనటువంటి హాస్టల్లో గర్ల్స్ బాయ్స్ ను ఒకే గదిలో పడుకోబెడుతూ హాస్టల్ మాటున అక్రమ దందాలకు పాల్పడుతూ కొంతమంది దగ్గర డబ్బులు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా ఎవరైనా అతని అక్రమాలను ప్రశ్నిస్తే ఎస్సీ ఎస్టీ పరువు నష్ట దావం కేసు అంటూ ఆన్లైన్లో పిటిషన్లు నమోదు చేస్తూ బెదిరింపులకు దిగుతున్నాడని కొంతమంది బాధితులు ఆరోపించారు.అతని అక్రమాలపై సూర్య రేఖ న్యూస్ ఒక కథనాన్ని ప్రచురించింది.మరి కొంతమంది డబ్బులు ఇచ్చిన వ్యక్తులు జన్నారం పోలీసులను సంప్రదించగా జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఫోన్ చేసిన రిసీవ్ చేయకుండా డొంక తిరుగుడు సమాధానాలు చెబుతూ తప్పించుకుంటున్నాడని ఆరోపణాలు వినిపిస్తున్నాయి.ఎట్టకేలకు మా పత్రికలో ప్రచురించిన వార్త కథనం ద్వారా హాస్టల్లోనే పిల్లలను వదిలేసి రాత్రికి రాత్రే భార్యాభర్తలు తన సొంత ఊరైన సూర్యాపేట జిల్లాకు పారిపోయినట్లు తెలుస్తుంది.జన్నారం మండలం పొనకల్ కు చెందిన పిడిఎస్యు విద్యార్థి సంఘ నాయకుడిని అంటూ వసూళ్లకు పాల్పడేటటువంటి విద్యార్థి సంఘ నాయకుడుగా చెప్పుకుంటూ ఉండే ప్రభంజన్ సృజన్ కు చాలా దగ్గర సంబంధాలు ఉండేవి అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ప్రభంజన్ నక్సల్స్ కు కోవార్టుగా ఉంటున్నాడు అన్న ఆరోపణలు కూడా అతని మీద ఉన్నాయి.దీనితో రెండు రోజుల క్రితం డిజిపి





ముందు ప్రభంజనం లొంగిపోయినాడు.ఏది ఏమైనా జన్నారంలో అక్రమ ఫైనాన్స్ సైబర్ దండాలు ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసే గ్యాంగ్ జన్నారం లో ఉన్నట్లు తెలుస్తుంది దీనిపై సంబంధిత అధికారులు నిఘా పెట్టి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కొంతమంది సృజన్ చేతిలో మోసపోయిన అటువంటి వ్యక్తులు ఆరోపిస్తున్నారు.

## మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్య



**చెన్నూర్, డిసెంబర్ 20(సూర్య రేఖ):** భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రత్న వేణుగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా మద్యానికి బానిస.రోజు మద్యం తాగుతుండగా అతని భార్య అయినా రత్నలత మద్యం తాగవద్దని అనారోగ్య పాలవుతావని హెచ్చరించడం తో మనస్థాపానికి గురై మద్యం మత్తులో ఇంట్లో వ్యవసాయం గురించి తెచ్చిన గడ్డి మందును ఈ నెల 18 వ రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా చెన్నూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స గురించి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి కరీంనగర్ కి అక్కడి నుంచి హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 19 వ తేదీన రాత్రి 9 గంటల 52 నిమిషాలకు మృతి చెందినాడు.మృతుని భార్య రత్నలత ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని భీమారం ఎస్ఐ కె.శ్వేత తెలిపారు.

## నేడు గగన్ పహాడ్ లో విద్యుత్ సరఫరాల అంతరాయం



**రాజేంద్రనగర్,డిసెంబర్20 (సూర్యరేఖ)** గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ హర్షవర్ధన్ తెలిపారు.గగన్ పహాడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గగన్ పహాడ్ పారిశ్రామిక వాడ,శివాజీనగర్ ప్రాంతాలలో ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## పీవీ ఎక్స్‌ప్రెస్ హైవేపై మూడు కార్లుఢీ.. భారీగా ట్రాఫిక్ జామ్



**రాజేంద్రనగర్,డిసెంబర్ 20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్‌లో పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై రోడ్డు ప్రమాదం జరిగింది.రాజేంద్రనగర్ పిల్లనర్ నంబర్ 253 వద్ద మూడు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో పలువురు గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంతో ఉప్పర్‌పల్లి నుంచి ఆరంఘర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అయింది.ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు.గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అలాగే దెబ్బతిన్న వాహనాలను అక్కడి నుంచి తరలించారు. మూడు కార్లు పరస్పరం ఢీకొనడంతో 6కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న ప్రభుత్వ క్రిస్మస్ వేడుకలకు బయలుదేరి వెళ్లిన క్రైస్తవులు..




**రాజేంద్రనగర్,డిసెంబర్20(సూర్యరేఖ)** ప్రభుత్వపరంగా శనివారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రిస్మస్ వేడుకలకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి ఏడు బస్సులలో క్రైస్తవులు బయలుదేరి వెళ్లారు. చింతల్మెట్ బెథెస్తా మిషన్ గాస్పెల్ చర్చి,ఉప్పర్పల్లి రాక్ చర్చి,దుర్గానరగ్ ఎలోహిమ్ గాస్పెల్ చర్చి, ఆనంద్ నగర్ షాలేమ్ ప్రార్థన మందిరం,శివరాంపల్లి చర్చి,హైదర్ గూడ అగాపే గాస్పెల్ చర్చి,శాస్త్రీపురం లోని కర్మేల్ ప్రార్థన మందిరం,బుద్వేల్ హెబ్రోన్ చర్చిల పాస్టర్లు రెవరెండ్ కె.నతానియేల్,రెవరెండ్ కె. సుందర్పాల్,రెవరెండ్ సీహెచ్.సునీల్ సామ్యూల్, పాస్టర్ బటు శ్రీకాంత్,పాస్టర్ సోమారు రాజ్కుమార్, రెవరెండ్ థామస్ కురియన్,రెవరెండ్ జాన్,పాస్టర్ దినకర్,ల ఆధ్వర్యంలో ఆ సంఘాల నుంచి వందల సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు క్రిస్మస్ వేడుకలకు తరలి వెళ్లారు.

# వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడిగా హ్యాట్రిక్ సాధించిన ‘విజయ్’







**మందమర్రి,డిసెంబర్20(సూర్యరేఖ)**మార్కెట్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడిగా ప్రముఖ వ్యాపారి తమ్మిశెట్టి విజయ్ హ్యాట్రిక్ విజయం సాధించి తన పేరుకు సార్థకం చేశారు. పట్టణంలోని హనుమాన్ ఆలయంలో శనివారం నిర్వహించిన వ్యాపార సంఘం ఎన్నికల్లో మూడోవసారి ఆయన ఘన విజయం సాధించి విజయాన్ని విజయ్ గా మార్చుకున్నారు.ఇది వారి మూడోవసారి పదవి దక్కించుకున్న చరిత్రాత్మక ఘనతకు సంకేతంగా నిలిచింది.అధ్యక్ష పదవికి విజయ్ కుమార్,మాయ రమేష్,లు పోటీ పడగా విజయ్ కుమార్ ఎన్నికయ్యారు.ఉదయం8నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించిన పోలింగ్ లో మొత్తం 511ఓట్లకు గాను 482 ఓట్లు పోలయ్యాయి.13 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టగా తమ్మిశెట్టి విజయ్ 300 ఓట్లు సాధించ గా,మాయ రమేష్ 169 ఓట్లు సాధించారు.131 ఓట్ల మెజారిటీ సాధించిన విజయ్ ని విజేతగా ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించి ధ్రువపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విజయం సాధించిన విజయ్ మాట్లాడుతూ... అధ్యక్షుడి ఎన్నికలో ఘన విజయం సాధించడంలో ఓటు వేసి తన గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక మార్కెట్ లో అమ్మకాలు, కొనుగోలు కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మూత్రశాలలు,మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేశానని,అతి త్వరలోనే దానిని ప్రారంభించి ప్రజల ఇబ్బందులు తీరుస్తానన్నారు. అంతే కాకుండా వ్యాపారస్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.తనపై నమ్మకంతో మూడు సార్లు వరుసగా అధ్యక్షులుగా గెలిపించిన పట్టణ వ్యాపారులకు అండగా ఉంటానన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విజయ్ ను తోటి వ్యాపారులు, సన్నిహితులు శాలువాలతో,గజ మాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాజా భజంత్రీలతో మార్కెట్ ప్రాంతంలో ఊరేగింపు చేపట్టారు. టపాసులు పేల్చి మిఠాయి పంపిణీ చేసి సంబ రాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారస్తులు,ఆయన సన్నిహితులు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి..**
**రవాణా,బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**
**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు -2026పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..**
**రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా,బీసీ సంక్షేమశాఖామంత్రి పొన్నం ప్రభాకర్**







**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)**జాతీయ రహదారి భద్రతమాసోత్స వాలు-2026పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా,ఆర్ అండ్ బీశాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,లాఅండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం.భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా,జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్,రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవాణా,బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని,గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని,కార్యక్రమం నిర్వహణపై యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే,ఆర్ అండ్ బీ,పీఆర్ పోలీస్ రవాణాశాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించా రు.అన్నిశాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్సీసీ,ఎన్ఎస్ఎస్,స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని,నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినవారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు.రోడ్డు ప్రమాదా ల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ అధికారులతో మాట్లాడుతూ..జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు ఆయా విద్యా సంస్థల్లో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించుటకు ఆర్అండ్ బీ,పీఆర్ పోలీస్,రవాణాశాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లా రవాణా శాఖా అధికారి మేఘాగాంధీ,ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్,డిఈఓ గోవిందరాజులు పీఆర్ ఈఈ హిర్యా నాయక్,ఆర్అండ్ బీఈఈ వెంకటరమణ ఆర్టీసీడీ ఎం.లావణ్య,మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిత్య,మున్సిపల్ కమిషనర్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ నూతన మండల అధ్యక్షులుగా బీ.యాదయ్య






**రాజేంద్రనగర్,డిసెంబర్20(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన మండల కమిటీని శనివారం శివరాంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక ల్లో అధ్యక్షులుగా బి.యాదయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పద్మశాలిపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఎండీ సాధాత్ అలీ,మైలార్ దేవ్‌పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ పి.నాగమణి ఎన్నికయ్యా రు.నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల ప్రధాన కార్యదర్శిగా ఏ.మహేశ్వర్, శివరాం పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కోశాధికారిగా పరమేశ్వర్లు ఎన్నికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా26మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.అదేవిధంగా జిల్లా ప్రతినిధులుగా సీత్యా నాయక్,వై.శ్రీనివాస్ రెడ్డి,జి.నందన ఉదయలక్ష్మి బాలకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్ని కలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు కే.గోపాల్ నాయక్ హాజరై నూతన కమిటీ సభ్యులను అభి నందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవా ల్సిన అవసరం ఉందన్నారు.ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా ఉపాధ్యాయులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విద్య బలంగా ఉన్నప్పుడే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.అందుకు ఉపాధ్యాయులుగా అందరం కృషి చేయాలని ఆయన కోరారు.

## ఫంక్షన్ కు వెళ్లి వచ్చే సరికి ఇల్లు గుల్ల



**దామరగిద్ద,డిసెంబర్20(సూర్య రేఖ)** ఫంక్షన్ కు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చే సరికి ఇళ్లు గుల్ల అయిన సంఘటన దామరగిద్ద పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మొగులమడక గ్రామంలో కోనేపురం వెంకటేష్ తండ్రి ఆశప్ప అనే వ్యక్తి కుటుంబ సభ్యులందరూ ఈ నెల 18 న కర్ణాటక రాష్ట్రం చింతకుంట గ్రామంలో ఎంగేజ్మెంట్ ఫంక్షన్ ఉన్నందున ఇంటికి తాళం వేసి ఫంక్షన్కు వెళ్లారు. మధ్యాహ్నం అందాజ మూడు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి బీరువా,పెట్టెలో దాచిన తులం బంగారు 18 తులాల వెండి,అలాగే రూ.50 వేల రూపాయలు దొంగిలించుకుని పోయారు.ఈ విషయంలో కోనేపురం వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు విచారణ చేపట్టారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో**
**వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపుపై తీపి కబురు**
**టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన**




**ఖమ్మం,డిసెంబర్20(సూర్య రేఖ)** : జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు,ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది.అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా వివరించారు.

**త్వరలో అక్రిడిటేషన్ కార్డులు...**

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రి య తుదిదశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు.రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ఏర్పాట్లనే పూర్తి చేస్తామని తెలియజేశారు.

## జర్నలిస్ట్ అనిల్ భగత్ కు భారత రాజ్యాంగం ప్రతి బహుకరణ..



**మందమర్రి,డిసెంబర్20(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ ప్రతిని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చాట్లపల్లి అనిల్ భగత్ కు బహుకరించారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాజ్యాంగం ఇంగ్లీష్ అనువాద ప్రతిని అందచేశారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...భగత్ సింగ్ యువజన సంఘం పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్ట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న అనిల్ చిన్న వయసులోనే స్వచ్ఛంద సేవకుడిగా,రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ గా,అనేక అవార్డుల అందుకోవడంతో పాటు అనేక కష్ట నష్టాలు చవిచూస్తున్నారని అన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న ప్రజల సమస్యలే తన సమస్యగా భావిస్తూ ప్రజల కోసం పరితపించే అనిల్ భగత్ వార్తలకు ప్రజల నుండి అధికారులు ప్రజాప్రతినిధుల వరకు అనేకమంది అభిమానులు ఉన్నారన్నారు.ఆర్టికల్ 19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్ ప్రెషన్ గురించి గళమెత్తె పత్రికా విలేకరులకు రాజ్యాంగం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆది వారికి,వారి వృత్తికి మాత్రమే కాకుండా ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు.అనంతరం జర్నలిస్ట్ అనిల్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛకు, సర్వతోముఖాభివృద్ధికి రాజ్యాంగం హామీ ఇస్తోందని, భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందని అంతటి ప్రాముఖ్యత కలిగిన భారత రాజ్యాంగం ప్రతిని తనకు బహుకరించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం





**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ..**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ దేవన్నగారి శేఖర్**

**కొల్చారం,డిసెంబర్ 20(సూర్యరేఖ)** కొల్చారం గ్రామానికి చెందిన వర్గాల సత్యనారాయణకి అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన సందర్భంలో వారికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో శనివారం రూ.58,500 చెక్కును కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగారి మల్లేశంగౌడ్, కొల్చారం గ్రామ సర్పంచ్ దేవనగారి శేఖర్ చేతులమీదుగా కొల్చారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం అందించడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ...నాకు అందించిన సీఎంఆర్ఎఫ్ చెక్ ద్వారా నాకు ఎంతో సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా వారు రావుల రాజిరెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ కమిటీ అధ్యక్షులు ఆశల శ్రీశైలం,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి,డాక్టర్ బాల్రాజ్, కలీం,సలీం,ఆయుబ్ అఖ్యాంశాం పెద్ది శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యథా ఎంపీడీవో తథా సిబ్బంది

**సమయపాలన పాటించని ఎంపీడీవో..**

**ఫీల్డ్ విసిట్ సాక్ తో డుమ్మా..**

**అడిగితే ఆరోగ్యం బాలేదంటూ సానుభూతి పొందే యత్నం..**

**ఎంపీడీవో కు ఇప్పటికీ గ్రామాల పేర్లు తెలవదు..**






**కొల్చారం,డిసెంబర్20(సూర్యరేఖ)**మండల కేంద్రమైన కొల్చారం ఎంపీడీవో రఫీకున్నీసా సమయపాలన పాటించడం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు.ఉదయం 11దాటితే ఎంపీడీవో సీట్లోకి రారని,సాయంత్రం నాలుగు కాకముందే వెళ్లిపోతారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. శుక్రవారం సైతం ఎంపీడీవో సహా పలువురు సిబ్బంది కార్యాలయానికి రాలేదు.ఫోన్ ద్వారా ఎంపీడీవోను సంప్రదించగా గత వారం రోజుల నుండి ఎలక్షన్ డ్యూటీలో అధిక పనివత్రికి గురయ్యామని,అందుకే రెస్ట్ తీసుకుంటున్నట్లు చెప్పారు.శనివారం సైతం ఉదయం11:30 దాటినా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకోలేదు. ఫోన్ ద్వారా సంప్రదించగా జిల్లా పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఎంపీడీవో పనితీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామాలలో ఫీల్డ్ విజిట్ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి రాకుండా,ఫీల్డ్ విజి,ఉన్నతాధికారి కార్యాలయంలో ఉన్నానంటూ విధుల నుండి తప్పించుకు తిరుగుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పనులు సక్రమంగా చేయడం లేదంటూ ఎవరైనా ప్రశ్నిస్తే ఆరోగ్యం బాగా లేదంటూ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొల్చారం ఎంపీడీవోకు ఇప్పటికీ గ్రామంలోని పంచాయతీల పేర్లు కూడా తెలవదు అని విమర్శలున్నాయి.ఉన్నతాధికారులు ఎంపీడీవో కార్యాలయంపై కన్నేసి ఉంచి అధికారులు సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కబడ్డీలో స్టేట్ టీంకు ఎంపికైన చల్మెడ యువకుడు..



**నిజాంపేట, డిసెంబర్ 20(సూర్యరేఖ)** మెదక్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో నిజాంపేట మండలం చల్మెడకి చెందిన సంగెపు గణేష్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యాడు.గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం గణేష్‌ను గ్రామస్థులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ఈనెల 27వ తేదీన మోటాటిరెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక అభివృద్ధి





**కొత్త సేవా కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానం..**

**ఉప్పల్,డిసెంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ మోటాటి రెడ్డి,మున్నూరుకాపు స్మశాన వాటిక కమిటీ సర్వసభ్య సమావేశం ఉప్పల్ లక్ష్మా రెడ్డికాలనీ అసోసియేషన్ హాల్ లో మేకల హనుమంత్ రెడ్డి అధ్యర్యంలో శనివారం జరిగింది. సమావేశంలో స్మశాన వాటిక అభివృద్ధి,కొత్త సేవ కమిటీ నిర్వహించాలని తీర్మాణించడం జరిగింది.ఈ నెల27వ తేదీ శనివారం మరోసారి కమిటీ సమావేశం నిర్వహించి కొత్తగా సేవా కమిటీని ఎన్నుకోవాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సమావేశానికి సదరు అధ్యక్షులు కార్యదర్శులు గైరాజరయ్యారు. సమావేశానికి మోటాటిరెడ్డి బంధువులు మున్నూరుకాపు సోదరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గౌనె విద్యాసాగర్ రెడ్డి,మేకల వెంకట్ రెడ్డి,గిరి రామకృష్ణ, నయాబు వెంకటేష్ సుక్క చంద్రమోహన్,గౌనె అర్జున్ రెడ్డి,మేకల దయాసాగర్ రెడ్డి,శామీర్ పేట ధర్మారెడ్డి, మందుముల అంజిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి,ఇతర కులబంధువులు పాల్గొన్నారు.

## గోల్కొండ కోటను సందర్శించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్20(సూర్యరేఖ)** తెలంగాణలో మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గోల్కొండ కోటను సందర్శించారు.కోట వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం,పోలీసు అధికారులు ఘనస్వాగతం పలికారు.కోటలోని శబ్ద తరంగాల ప్రత్యేకత,రాజప్రసాదాలు నాటి పాలనా విశేషాలను ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటన సందర్భంగా గోల్కొండ ఆలయ చైర్మన్ చంటిబాబు,ఈఓ వసంత ఆలయ కమిటీ బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి ఆలయ చరిత్ర వివరించారు.ఈ కార్యక్రమంలో బాల్ ప్రసాద్ తివారీ,ఎం.నాగేశ్వర్,ఆకుల చంద్రశేఖర్, ఎన్.శ్రీకాంత్, జి.సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న "మీ డబ్బు,మీ హక్కు"పై ప్రత్యేక అవగాహనా సదస్సు..

**క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31వరకు స్పెషల్ డ్రైవ్**

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత గంగ్వార్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా"మీ డబ్బుమీ హక్కు"అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసు కొని ఆర్థిక పరమైన ఆస్తులు (సొమ్ము)సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమ 31వరకు కొనసాగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు.క్లెయిమ్ చేసు కోని బ్యాంక్ పొదుపులు,ఇన్సూరెన్స్ ఖాతాలు,తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ,సెబీ,ఐఆర్డిఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో భాగంగా ఈ నెల23వ తారీకున (మంగళవారం)నారాయణపేట్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు కలెక్టర్ తెలిపారు.బ్యాంకులో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా పొంద వచ్చుని,క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ భీమా సంస్తని, సంప్రదించ వచ్చుని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్ట ర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 24,25 తేదీల్లో ఆటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా రాజేందర్ కుమార్ డెగాన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్20(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి బల్దియాకాలనీలోని క్రీడాప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి సందర్భంగా రాజేందర్ కుమార్ డిగన్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 24,25 తేదీల్లో 2 రోజులపాటు క్రికేట్ క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ...దేశం కోసం అటల్ బిహారీ వాజపేయి చేసిన సేవలు వెల కట్టలేనివన్నారు.రాజేందర్ కుమార్ డిగన్ చివరి శ్వాసవరకు భారతీయ జనతా పార్టీకి సేవలందించారని గుర్తు చేసుకొన్నారు.క్రీడలు మాన సిక,శారీరక దృఢత్వానికి ఎంతగానో దోహద పడతాయన్నారు.ప్రజల్లో ముఖ్యంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు 24,25ల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తునట్లు తెలిపారు.ఈ క్రికెట్ టోర్నమెంట్లో పరిసర ప్రాంతాలలోని ఉత్సాహ వంతులైన క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటారని,వారిని ప్రోత్సహించడం తమ కర్తవ్యమని కార్పొరేటర్ బోహిని దర్శన్ పేర్కొన్నారు.

## డాక్టర్స్ సెల్ జిల్లా కోఆర్డినేటర్‌గా రాజ్‌కుమార్ నియామకం..






**బెల్లంపల్లి,డిసెంబర్20(సూర్యరేఖ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలోని డాక్టర్స్ సెల్ మెడికల్ హెల్త్ విభాగంలో జిల్లా కోఆర్డినేటర్ గా కొత్తపల్లి రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ నియామక ఉత్తర్వులను టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. ఎం.రాజీవ్ శనివారం విడుదల చేశారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో సమన్వయంతో పనిచేయాలని,ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో డాక్టర్స్ సెల్ కీలక పాత్ర పోషించాలని డా.రాజీవ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొత్తపల్లి రాజ్‌కుమార్ మాట్లాడుతూ... తనపై ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య సేవల విస్తరణకు డాక్టర్స్ సెల్‌ను మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు

# ఆర్బీఐ గవర్నర్,తో హైదరాబాద్ సీపీ సజ్జనర్ భేటీ

**సహకారం ఉంటేనే నేరాలకు కళ్లెం..**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్20(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని ఆర్బీఐ కార్యాలయంలో గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో నగర సీపీ వీసీ సజ్జనర్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం ప్రత్యేకంగా భేటీ అయ్యింది.ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ఆర్బీఐ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లింది.బ్యాంకుల దేశ ఆర్థిక వ్యవస్థకు సామాన్యుల కష్టార్జితానికి పెను సవాలుగా మారిన సైబర్ నేరాలు,ఆర్థిక మోసాలకు చెక్ పెట్టాలంటే ప్రస్తుత బ్యాంకింగ్ నిబంధనల్లో సమూల మార్పులు అనివార్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ అన్నారు.సైబర్ నేరగాళ్లకు ఆక్సిజన్లా మారిన 'మ్యూల్ ఖాతాల నియంత్రణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)మరింత కఠినంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ...సైబర్ నేరగాళ్లు అమాయక విద్యార్థులు,కూలీలకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు కమీషన్ ఆశచూపి,వారి పేర్లతో బ్యాంక్ ఖాతాలు తెరిపిస్తున్నారని సీపీ సజ్జనర్ ఆవేదన వ్యక్తం చేశారు.బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును క్షణాల్లో ఈ ఖాతాల ద్వారానే మళ్లిస్తున్నారని వివరించారు.వీటిని అరికట్టడానికి మ్యూల్ ఖాతాల గుర్తింపునకు ప్రత్యేకంగా 'సెంట్రలైజ్డ్ డేటాబేస్ ఏర్పాటు చేయాలన్నారు.

**-ఖాతాలు తెరిచే సమయంలో..**

ఖాతాలు తెరిచే సమయంలో బ్యాంకు సిబ్బంది పాటించాల్సిన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని కోరారు.ముఖ్యంగా ఖాతాదారుడు భౌతికంగా ఉన్నాడా లేదా అని నిర్ధారించుకునేందుకు జియో వెరిఫికేషన్,లైవ్ వీడియో కేవైసీని తప్పనిసరి చేయాలన్నారు.దీనివల్ల మ్యూల్ ఖాతాలకు అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు.సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితుల సొమ్మును కాపాడాలన్నా, నేరగాళ్లను పట్టుకోవాలన్నా బ్యాంకుల నుంచి సత్వర స్పందన ఉండాలని ఆర్బీఐ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం ఒక్కో బ్యాంకు ఒక్కో ఫార్మాట్లో స్టేట్మెంట్లు ఇస్తుండటం వల్ల దర్యాప్తులో జాప్యం జరుగుతోందన్నారు.అన్ని బ్యాంకులు ఒకే తరహాలో స్టేట్మెంట్లు ఇవ్వాలన్నారు.డెబిట్,క్రెడిట్ వివరాలతో పాటు, డబ్బు పంపిన,అందుకున్న వారి పూర్తి వివరాలు స్పష్టంగా ఉండాలి.పోలీసుల దర్యాప్తునకు కీలకమైన సాంకేతిక ఆధారాలను వెంటనే పంచుకునేలా బ్యాంకులకు ఆదేశాలివ్వాలని కోరారు.డైరెక్ట్ సెల్లింగ్,మల్టీలెవల్ మార్కెటింగ్ పేర్లతో జరుగుతున్న పిరమిడ్,పాంజీ స్కీమ్లు దేశ ఆర్థిక వ్యవస్థకే ముప్పుగా మారాయని సీపీ పేర్కొన్నారు.ఇంటి నుంచే సంపాదన,పార్ట్టైమ్ జాబ్స్ పేరుతో నిరుద్యోగులు,గృహిణులను మోసగిస్తున్న ఇలాంటి సంస్థలపై ఈడీ,సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**-తగు చర్యలకు తీసుకుంటామని గవర్నర్ హామీ..**

సీపీ సజ్జనర్ లేవనెత్తిన అంశాలు,సమర్పించిన మూడు వేర్వేరు లేఖలపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సానుకూలంగా స్పందించారు.ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో హైదరాబాద్ అదనపు సీపీ (క్రైమ్స్) ఎం.శ్రీనివాసులు ఐపీఎస్,సీసీఎస్ డీసీపీ శ్వేత సైబర్ క్రైమ్స్ డీసీపీ అరవింద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి బుర్రలు..గట్టి ఆవిష్కరణలు





**భారతి విద్యానికేతన్ లో సైన్స్ ఫెయిర్..**

**110 ప్రాజెక్టులను రూపొందించిన 300మంది విద్యార్థులు..**

**ధన్వాడ,డిసెంబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో శనివారం భారత విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్ట్ వర్క్స్ సొంతంగా తయారు చేసిన ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు.ఈ సందర్భగా పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పిల్లలో సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడు కూడా సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ సొంతంగానే సైన్స్ పరికరాలను తయారు చేసి వివరించడం జరిగిందన్నారు.ప్రతి విద్యార్థి ఓం శాస్త్రవేత్తగా తయారై సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంలో భాగంగానే ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు.విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకుని నూతన సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల ప్రదర్శనలు చూసి చాలా సంతోషంగా ఉంది అని కరస్పెండెంట్ విజయలక్ష్మికి సంతోషం వ్యక్తం చేశారు.సైన్స్ ఫెయిర్లో భాగంగా విద్యార్థులు ఆర్మీ క్యాంప్. ఆర్మీ ట్యాంకర్, శీతోష్ణస్థితి ప్రభావాలు అభినందన వర్షపు నీటి సంరక్షణ వాయు కాలుష్యం,రహదారి భద్రత భూగోళ ఉష్ణోగ్రత పెరుగుదల,భూమి మరియు సూర్యుడు,వాయు కాలుష్యం చంద్రయాన్-3,వాటర్ క్యూరిఫికేషన్ హార్ట్ వర్కింగ్ సిస్టమ్ లాంటి ప్రాజెక్ట్ వర్క్ చేసి,వాటి పనితీరును వివరిస్తూ..అందరిచేత ప్రశంసలు పొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటతో మల్లాపూర్ లోని మంచి నీటి సమస్యకు కృషి

**నెమలి అనిల్ కుమార్**





**ఉప్పల్,డిసెంబర్20(సూర్యరేఖ)**"బస్తీబాట"కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచి నీటి సమస్య పరిష్కారం కోసం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ శనివారం మల్లాపూర్ జలమండలి ఏ.ఈ సిరాజ్ తో కలిసి కె. ఎల్.రెడ్డి నగర్ కాలనీ,భవానినగర్ కాలనీ,హెచ్ సి ఎల్ కాలనీలలో పర్యటించడం జరిగింది.నీటి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు చేపట్టి అతి త్వరలో పరిష్కరించే విధంగా ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఏ.ఈ ని నెమలి అనిల్ కుమార్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్ ,సంయుక్త కార్యదర్శి వుండం శ్రీనివాస్ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,లైన్ మెన్లు,తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ల ఎన్నికలు..



**చెన్నూర్,డిసెంబర్20(సూర్యరేఖ)** జైపూర్లో వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ఎన్నికలను తిరిగి శనివారం ఎన్నికలు నిర్వహించారు.3గ్రామ పంచాయతీలు టేకుమట్ల,మిట్టపల్లి,వేలాలలో వాయిదా పడ్డ ఉపసర్పంచ్ ఎన్నికలను ఆర్లు రాజన్న,శ్యాంసుందర్,రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.టేకుమట్ల ఉపసర్పంచ్గా గోనె ప్రవీణ్, వేలాల సుందిళ్ల రాజలింగు,మిట్టపల్లి-కుమ్మరి రాకేష్ను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎంపీడీవో సత్యనారాయణ,ఎంపీఓ బాపూరావు,తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు టీకాలు..




**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ అంగన్వాడి కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు,పుట్టిన 5ఏళ్ల లోపు గల పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందని హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పుట్టిన పిల్లలకు ప్రతి శనివారం టీకాలు వేస్తున్నామని చిన్నారులను బరువు గర్భిణీ స్త్రీలకు కావలసిన మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలుసలోని అంజలి, అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి,గౌరి,గర్భిణీ స్త్రీలకు తదితరులు ఉన్నారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం..



**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)**మండలం రాంపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశంలో భాగంగా పోషక ఆహారోత్సవం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌష్టిక ఆహారం విద్యార్థుల ఎదుగుదలకు దోహదం చేస్తుందని,మనం ప్రతిరోజు తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు,ప్రోటీన్లు,క్రొవ్వులు,విటమిన్లు, ఖనిజలవణాలు ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు.ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు నువ్వుల లడ్డూలు,పల్లి పట్టీలు,బెల్లం అన్నం చపాతీలు,వెజ్ బిర్యానీ,ఆలూ చిప్స్, సేమియా పులిహోర పకోడీలు మిర్చీలు,అరటి చిప్స్, రవ్వ లడ్డూలు,సిరా,రకరాల పాయసంలు ఉప్మా మొదలగు ఆహార పదార్థాలను తెచ్చి విద్యార్థులకు వడ్డించారు.ఈ సమావేశంలో తల్లిదండ్రులతో పాటు నూతన సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ ఉపసర్పంచ్ అనిల్,వార్డు సభ్యులు మెహరూన్,శిరీష, సయ్యద్ సతీష్,రాములు కార్యదర్శి చంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలపై కుక్కల దాడి

**భయభ్రాంతులకు గురవుతున్న కాపరీలు**



**ఖమ్మం,డిసెంబర్20 (సూర్యరేఖ):**కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో జోనబోయిన కృష్ణయ్య గొర్రెల దొడ్డిలో ఉన్న వాటిని రాత్రి తెల్లవారుజామున 3 గంటల సమయంలో కుక్కలు 15 గొర్రెలను చంపివేసి10 గొర్రెలను గాయపరిచాయి. అందులో వాటి పరిస్థితి కూడా విషమంగా ఉంది. చంద్రుపట్లలో గతంలో మేరుగు కృష్ణయ్య గొర్రెల దొడ్లో ఉన్న 20 శాల్తీలు ఇదే విధంగా తెల్లవారుజామున ఆ దొడ్డిలో పడి చంపేయడం జరిగింది.దీంతో బాధిత గొర్రెల కాపర్ల బాధ వర్ణాతీతంగా మారింది.గ్రామంలో కుక్కల ద్వారా జనానికేకాక మూగజీవాలకు కూడా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.ఎన్నో చోట్ల ఈ విధంగా కుక్కల ద్వారా నష్టం జరుగుతున్న కుక్కల నివారణకు పరిష్కార మార్గాలే కరువయ్యాయి. సంబంధిత అధికారులు ఈ గొర్రెల కాపరి పరిస్థితి గమనించి ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# నాడు భార్య నేడు భర్త





**22న ప్రమాణ స్వీకారం చేయనున్న అంజన్న**
**స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ గెలవడం జరుగుతుంది.**

**ధన్వాడ,డిసెంబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో స్వతంత్ర అభ్యర్థిగా వార్డ్ మెంబర్ గా పోటీ చేస్తూ గెలుస్తూ వస్తున్న అంజన్నను పలువురు అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలు ధన్వాడ పంచాయతీ ఎన్నికలు రెండో విడతలో పూర్తి చేశారు.పదో వార్డులో అంజయ్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి102 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఓడిస్తూ అంజయ్య స్వతంత్ర అభ్యర్థిగా 102 ఓట్లతో గెలుపొందారు.నాడు సైతం అంజయ్య భార్య సంధ్య స్వతంత్ర అభ్యర్థిగా వార్డ్ మెంబర్ గా పోటీ చేసి గెలుపొందారు.నేడు సైతం అంజయ్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వార్డు మెంబర్ గా గెలుపొందారు.ఈనెల 22న గ్రామపంచాయతీ కార్యాలయంలో జరగబోయే ప్రమాణస్వీకారంలో అంజయ్య వార్డ్ మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ రెండుసార్లు వార్డ్ మెంబర్ గా గెలుపొందిన అంజయ్యను పలువురు సన్మానిస్తూ అభినందిస్తున్నారు.భవిష్యత్తులో ఇంకా రాణించాలని ఆకాంక్షించారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి..**
**రవాణా,బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**
**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..**
**హాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**





**మెదక్,డిసెంబర్20(సూర్యరేఖ)** రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా,ఆర్ అండ్ బీశాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,లాఅండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ భగవత్, జాతీయ రహదారుల ఆర్టీసీ, పోలీస్,వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా,జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయం నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రవాణా,బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని,గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు.గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని,కార్యక్రమం నిర్వహణపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే,ఆర్ అండ్ బీ,పీఆర్ పోలీస్,రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్సీసీ,ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని,నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

**-అవగాహన సదస్సులు నిర్వహిస్తాం..**
**-మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు 9సార్లు నిర్వహించామని,ఇంకా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాసరచన,డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు.స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు.నేషనల్ హైవే ఆర్అండ్ బీ,పీఆర్, పోలీస్,రవాణాశాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి,బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని,వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ మహేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్,ఆర్ టిసిడిపో మేనేజర్ ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# కాసింపూర్,షౌకత్ పల్లి పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసేది ఎక్కడ...?

**నిజాంపేట,డిసెంబర్20 (సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసింపూర్,షౌకత్ పల్లి, గ్రామపంచాయతీలు నూతనంగా ఏర్పడిన సంగతి తెలిసిందే. ఇటీవల స్థానిక ఎన్నికలలో షౌకత్ పల్లి గ్రామం సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులతోపాటు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగేకాసింపూర్ గ్రామంలో 6 వార్డ్ సభ్యులు ఒక గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ రెండు నూతన గ్రామపంచాయతీల సభ్యులకు ప్రమాణం స్వీకారం చేసేందుకు గ్రామపంచాయతీ భవనాలు లేకపోవడం విడ్డూరంగా మారింది.వేలు ఖర్చు పెట్టి సర్పంచ్,లుగా గెలుపొందితే సర్పంచ్ పాలకవర్గం సమావేశానికి భవనం లేకపోవడం సమస్యగా మారింది.దీంతో నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకవర్గం తాత్కాలికంగా ప్రభుత్వ




ప్రాథమిక పాఠశాలలో ఒక రూమును కేటాయించుకొని ప్రమాణ స్వీకారం చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు.గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే టెంటు వేసుకొని గ్రామసభలు ఏర్పాటు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.త్వరలోనే గ్రామపంచాయతీ భవనాల ఏర్పాటుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## మల్లాపూర్ లో అయ్యప్ప పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి..



**ఉప్పల్,డిసెంబర్20(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ కె.ఎల్.రెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో అరుణోదయ కలసాంస్కృతిక వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ అయ్యప్ప పడి పూజా మహోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అరుణోదయ కళా సాంస్కృతిక వేదిక అధ్యక్షులు సి.రాధాకృష్ణన్,కార్యదర్శి సునీష్ జాకోబ్ కోశాధికారి ఎం.బిజూ కుమార్ మాణి వెంకట్ కేఎల్ రెడ్డినగర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు వి. ఎస్.ప్రకాష్ రెడ్డి,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయిగౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్,ఎస్ వి.కిట్టు,దంతూరి రాజు గౌడ్, కోయగూర బాలరాజ్ శ్రీనివాస్ కె.రాజేష్,రుపేందర్ రెడ్డి,కె.సురేష్, ఎం.జయంత్ గౌడ్,వంగవీటి ప్రిన్సు,వినీష్ యాదవ్,స్థానికులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా..

**కాంగ్రెస్ పార్టీలో చేరిక.**



**కామారెడ్డి,డిసెంబర్20(సూర్యరేఖ)**ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన నాయకులు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ,ఆ పార్టీ నాయకత్వంపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని తెలిపారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం నెంబర్?1గా నిలిచింది.ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో 46గ్రామ పంచాయతీల్లో ఏకగ్రీవంగా సర్పంచులు ఎన్నిక కావడం రాష్ట్రంలోనే ఒక రికార్డు.ఎమ్మెల్యే మదన్మోహన్ సమర్థ నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని,ఫలితంగా నియోజకవర్గంలోని 85శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని,అదే నమ్మకంతో ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మండల సీనియర్ నాయకులు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీబీ -రామ్ జీ బిల్లులు దహనం

**ఉపాధి హామీ పథకం చట్టం నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు**
**చట్టం రద్దును వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వీబీ జీ రామ్ జీ బిల్లుల దహనం**




**ఖమ్మం,డిసెంబర్20(సూర్య రేఖ)**కల్లూరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో వున్న బీజేపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ..దానిస్థానంలో వీబీ జీ రామ్ జీ బిల్లును తీసుకువచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా ఆమోదించుకుందని వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు క్రిష్ణార్జునరావు మండిపడ్డారు.దీన్ని వ్యతిరేకిస్తూ శనివారం కల్లూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు తన్నీరు క్రిష్ణార్జునరావు మాట్లాడుతూ..వామపక్షాల పోరాటంతో 2005 వ సంవత్సరంలో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన వీబీ రామ్ జీ 2025 పథకాన్ని వెంటనే రద్దుచేయాలని మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు. నూతన చట్టం 125 రోజుల పనిదినాలు కల్పిస్తామని చెప్పటం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు.కూలీ డబ్బులు పెంచకుండా తగ్గించడం పేదలను వంచించి పెద్దలకు పంచటమేనని అన్నారు.బిల్లులు ఉపసంహరించుకొని వెంటనే మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్,వడ్రాణపు సత్యం,రవి,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య భారతంలో మాకు స్వేచ్ఛ లేదా.!





**పదవి ఇవ్వకున్నా సరే..**
**మమ్మల్ని ఇష్టం వచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సమంజసం..**
**దళితుల ఆవేదన..**

**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** స్వాతంత్ర్య భారతంలో అన్ని కులాలకు స్వాతంత్ర్యం లభించింది.కానీ మండలపరిధిలోని చల్మేడ గ్రామంలోని దళితులకు ఇంకా స్వాతంత్ర్యం లభించలేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామానికి సర్పంచ్ స్థానం బీసీ (జనరల్)రాగా ఈసారి ఉపసర్పంచ్ కావాలని గ్రామంలోని కొంతమంది గ్రామ పెద్దలను దళితులు అడిగారు.దానితో గ్రామంలో ఆధిపత్యం వహిస్తున్న రెండు,మూడు కులాల పెద్దలు ఒప్పుకోకపోవడంతో గ్రామంలోని ఇతర కులస్తులతో కలసి బహుజన మహాకూటమిని ఏర్పాటు చేసుకుని ఎన్నికల బరిలో దిగారు.ఉప సర్పంచ్ పదవి దళితులకు ఇస్తామని అన్ని కులాల వారు ఒప్పుకోవడంతో ఈ విషయం మింగుడు పడని ఆధిపత్య కులాలు బహుజన కూటమి సర్పంచ్ అభ్యర్థిని,ప్యానెల్ వార్డు మెంబర్లను ఓడించారు.ఈ ప్యానెల్ లో గెలుపొందిన ఇద్దరు దళితులలో ఒకరికి ఉపసర్పంచ్ పదవి ఇవ్వమని అడుగుతే మాల,మాదిగలు మా పక్కన కుర్చీలలో కూర్చుంటారా అని అసభ్యకరమైన పదజాలంతో దూషించారని దీనితో ఆగ్రహించిన దళితులు వారివారి కులవృత్తులకు స్వస్తి పలికారు.మాదిగ వారు డప్పుకొట్టమని,బ్యాగరి వారు పాడే కట్టెలు తేమని..బైండ్ల వారు పండుగలు చేయమని పారిశుద్ధ్య పనులకు రామని తేల్చిచెప్పారు. కంప్యూటర్ యుగంలో కూడా కులాల పేరు చెప్పి తిట్టడం ఎంతవరకు సమంజసమని దళితులు ప్రశ్నిస్తున్నారు.

**-ఎస్సి రిజర్వేషన్ ఇప్పటికి రాలే..**

మండలంలోని పలు గ్రామాల్లో ఒకసారి కాకపోతే ఒకసారి అయిన ఎస్సి రిజర్వేషన్ వచ్చిందని రాని గ్రామాల్లో దళితులకు ఉపసర్పంచ్ పదవి ఇచ్చారని కానీ చల్మేడలో మాత్రం ఇప్పటి వరకు దళితులు సర్పంచ్,ఉపసర్పంచ్ కానీ అయిన దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పదవి వ్యామోహంతో కొంతమంది ఊసరవెల్లి లా రంగులు మార్చి ఎన్నికల్లో మమ్మల్ని ఓ పావులా వాడుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి నెల 30న పౌర హక్కుల దినాన్ని నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్న అది నామమాత్రమే నని వారు స్పష్టంచేశారు. గ్రామ పంచాయితీ దగ్గర గ్రామస్తులందరి ముందు నిర్వహించాల్సిన పౌర హక్కుల దినాన్ని మా దళితుల వాడల్లో మాత్రమే పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూతన పాలకవర్గాన్ని సన్మానం





**సన్మానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,**
**కంటారెడ్డి తిరుపతిరెడ్డి**

**నిజాంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)**మండల పరిధిలోని కల్వకుంట నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శనివారం మాజీ ఎంపీ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన పాలకవర్గాన్ని ఆయన శాలువాతో సన్మానించారు. అలాగే మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,ని కలవడం జరిగింది.కల్వకుంట నూతన పాలకవర్గాన్ని ఆయన శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని వారు బీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి,ఉప సర్పంచ్ రంగ శ్యామల,వార్డు సభ్యులు మన్నే మైపాల్,బ్యాగరి తిరుపతి,భవాని రేణుక శ్రీనివాస్ గౌడ్,జోగేలి రాజు,భారతమ్మ, కనకరాజు నూర్జహాత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై జీవన్ సింగ్ ఆగ్రహం..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 20(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతంలో శ్రీరంగనాథ స్వామి ఆలయంలో 16డిసెంబర్ నుండి16 జనవరి వరకు 30రోజులపాటు జరుగు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇన్ఛార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆగ్రహంతో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో మంత్రులే స్వయంగా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షలు చేసేవారని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భక్తుల సౌకర్యాలను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు.అధికారుల సమన్వయ లోపంతో భక్తులకు ఇబ్బందులు కలిగితే ప్రభుత్వాన్నినిలదీస్తామని,ప్రభుత్వం వెంటనే ఉత్సవాలకు సహకరించాలని ఠాకూర్ జీవన్ సింగ్ డిమాండ్ చేశారు.

## రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు






**ఉప్పల్,డిసెంబర్20(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తెలిపారు.మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్‌లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.శనివారం రామంతపూర్ డివిజన్‌లోని ఇందిరానగర్ కాలనీలో రూ.57 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.నాగమణి ఏ.ఈ.మౌనిక,కాలనీ వాసులు కొమిరిశెట్టి హరి, ఏర్వ బాలరాజ్,చక్రపాణి, అంజిరెడ్డి చిలకమర్రి నర్సింగరావు చంద్రయ్య పూస సత్తయ్య,బిక్షపతి బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## తెలంగాణలో పోటీ చేస్తాం..

**గుండా సంతోష్ నేత**

**కామారెడ్డి,డిసెంబర్20(సూర్యరేఖ)** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆపార్టీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి గుండా సంతోష్ నేత ఒక ప్రకటనలో తెలిపారు.జనసేన పార్టీ నుండి పోటీ చేసేవారు తమను సంప్రదించాలని సంతోష్ కోరారు.పార్టీ అధినేత సూచన మేరకు తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆయన తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులు బయోడేటాతో తమను కలవాలని ఆయన అన్నారు.నీతి నిజాయితీగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన తెలిపారు.



## శ్రమదాన దివస్ సందర్భంగా వెంకటరెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో శ్రమదానం..

**కార్పెంటర్ పనులు చేసిన ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ ప్రతినిధులు**



**ఉప్పల్, డిసెంబర్20(సూర్యరేఖ)**శ్రమదాన దివస్ సందర్భంగా వెంకట్ రెడ్డినగర్ ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ అధ్యక్షుడు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డినగర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో క్లబ్ సభ్యులు శ్రమదానం, కార్పెంటర్ పనులు చేశారు.పాఠశాలలోని కిటికీలు, తలుపులు చిన్న చిన్న మరమతులు ఉచితంగా చేశారు.ఈకార్యక్రమంలో విశ్వనాధుల రామకృష్ణ చారి,అనంతోజు శ్రీనివాస్ చారి,కేతోజు రాఘవులు చారి,సతీష్ చారి,కేతోజు కృష్ణచారి, బ్రహ్మచారి,వెంకటేష్ చారి,గన్నోజు బాలాచారి,ఫెవికాల్ ఇన్చార్జి కంపెనీ ప్రతినిధి విద్యాసాగర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిపేట సర్పంచిని సన్మానం చేసిన జి.సి.ఆర్.



**కామారెడ్డి,డిసెంబర్20 (సూర్యరేఖ)**బిబిపేట గ్రామ సర్పంచిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎద్దుల స్వదిక -సాయినాధ్ దంపతులను టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ఓటమి ఎరుగని నాయకుడిగా ప్రజాసేవటిగా ప్రజలందరిని ఆత్మభిమానం పొందిన సర్పంచ్ గా ఎద్దుల స్వదిక -సాయినాథ్ గెలిపించిన బిబిపేట్ గ్రామ సర్పంచ్ గా గెలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మున్ముందు రాబోయే ఎన్నికల్లో ఇదే ఉస్సాంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా,చాట్ల వంశీకృష్ణ,పిడుగు సాయిబాబా గడ్డమీది మహేష్,అరవింద్,బల్ల శ్రీనివాస్,చింతలనరేష్ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

**తన్వి క్యాటర్స్ నిర్వాహకులు బొబ్బిలి నరసింహారెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్20(సూర్యరేఖ)**అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని తన్వి క్యాటర్స్ నిర్వాహకులు బొబ్బిలి నరసింహారెడ్డి అన్నారు.మండల దీక్షను పూర్తి చేసుకొని ఉప్పరపల్లికి చెందిన 30 మంది స్వాములు హరిహర క్షేత్రం నుంచి ఇరుముళ్లతో శనివారం శబరిమలకు బయలుదేరారు.ఈ సందర్భంగా అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు.అనంతరం తన్వి క్యాటర్స్ నిర్వాహకులు భూపాల్ రెడ్డి అన్నదానం నిర్వహించారు.సాయంత్రం అయ్యప్ప ఆలయం నుంచి ర్యాలీగా గ్రామం పొలిమేర వరకు పాదయాత్రగా చేరుకొని శబరిమలకు బయలుదేరారు.

## ఈనెల 23న "మీ డబ్బు,మీ హక్కు" పై ప్రత్యేక అవగాహనా సదస్సు..

**క్లెయిమ్ చేసుకొని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31వారుకు స్పెషల్ డ్రైవ్..కలెక్టర్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా"మీ డబ్బుమీ హక్కు"అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసు కొని ఆర్థిక పరమైన ఆస్తులు (సొమ్ము)సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమ 31 వరకు కొనసాగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు,ఇన్సూరెన్స్ ఖాతాలు,తదితరాలు క్లెయిమ్ చేసుకొ నేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ,సెబీ,ఐఆర్ డిఏ, బ్యాకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో భాగంగా ఈ నెల 23వ,తారీకున (మంగళవారం)నారాయణపేట్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం11.00 గంటల నుండి సాయంత్రం4గంటల వరుకు శిబిరం నిర్వహించనట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకొని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గం వెబ్సైట్ ద్వారా పొంద వచ్చని క్లెయిమ్ చేసుకొని ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ,భీమా సంస్థని,సంప్రదించ వచ్చని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 30న తెల్లవారు జామునే ఉత్తర ద్వారం నుండి భగవద్దర్శనం




**ఉత్సవాల కరదీపిక ఆవిష్కరణలో ఆలయ ట్రస్ట్ ఎస్. చారి,రాజగోపాలాచారి,జీవన్ సింగ్**

**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్20(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతంలో శ్రీరంగనాథ స్వామి ఆలయంలో 16డిసెంబర్ నుండి16జనవరి వరకు 30రోజులపాటు ప్రతిరోజు ఉదయం 5గంటల నుండి 8గంటల వరకు గోదా అమ్మవారి తిరుప్పావై పారాయణము శాత్తుమురై తీర్థప్రసాద గోష్టిస్వామి వారి వైకుంఠోత్సవాలు గోదా అమ్మవారి ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీరంగనాథ స్వామిదేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ శృంగారం తిరువేంగళాచార్యులు అర్చకులు శృంగారం రాజగోపాలా చార్యులు తెలిపారు.ఈసందర్భంగా శనివారం ఆలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ధనుర్మాస ఉత్సవాల కరదీపి కను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగు ముఖ్య కార్యక్రమాల వివరాలను వివరిస్తూ.. 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి తెల్లవారు జామున 2.గం.లకు మూలవిరాటకు అభిషేకము 3.00 గం.లకు వస్త్రాలంకారము తోమాల సేవ,తిరుప్పావై సేవాకాలము,బాల భోగ నివేదనము, మంగళాశాసనము,5.01గం.లకు వైకుంఠ ద్వార దర్శనము గరుడవాహన సేవ, 7.00 గం.లకు దర్శనము ప్రారంభము రాత్రి 7.గం.ల నుండి 5 రోజులు రావత్తు ఉత్సవ ప్రారంభము,రాత్రి 12.గంల వరకు దర్శనము అర్చన తీర్థప్రసాదములు వితరణ ఇత్యాది కార్యక్రమాలు జరుగునని తెలిపారు. 3వ తేదీ శనివారం సా.6.గం.లకు నుండి సేవకాలం నమ్మాళ్వార్ పరమపద ఉత్సవము రాత్రి 8.గం. లకు పల్లకి సేవ రాత్రి 9.గం.లకు హారతి, శాత్తుమురై మరియు వివిధ రకముల ప్రసాదము లు గోష్ఠి,వినియోగం జరుగును. రాపత్తు ఉత్సవ సమాప్తి రాత్రి 11గం.ల వరకు జరుగును.14వ తేదీ బుధవారం భోగి పర్వదినమున 8.గం.లకు శ్రీ గోదా రంగనాథస్వామి వారికి అభిషేకము రాత్రి 7.గం.లకు శ్రీగోదా రంగనాథస్వామి కళ్యాణోత్సవము,తీర్థ ప్రసాద గోష్ఠి.16వ తేదీ సా.5.గం.లకు నుండి రాత్రి శ్రీగోదా అమ్మవారి కరినోము ఉత్సవము,రాత్రి 10.గం.ల వరకు ధనుర్మాస వ్రత సమాప్తి అతి వైభవముగా జరుగునని తెలిపారు.కావున భక్తులందరూ సకాలమునకు విచ్చేసి స్వామి వారిని సేవించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించగలరని ఆలయ ట్రస్టీలు కోరారు.ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ కార్వాన్ ఇన్చార్జి ఠాకుర్ జీవన్ సింగ్, కార్పొరేటర్లు బోహిని దర్శన్,శంకర్ యాదవ్, పోలీస్ అధికారులు,వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు తదితర రాజకీయ రాజకీయేతర నాయకులు,సంఘ సేవకులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క పూర్తిగా తొలగించే వరకు బిల్లులు చెల్లించవద్దు




**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**

**ఉప్పల్,డిసెంబర్20(సూర్యరేఖ)**నాచారంలోని హెచ్ఎంటినగర్,ఇందిరానగర్లలో గత కొన్ని రోజులుగా దోమల సమస్య రోజురోజుకు తీవ్రతరం అవుతూ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు.దీనికి ప్రధాన కారణం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో విపరీతంగా వచ్చి చేరిన గుర్రపు డెక్క,హెచ్ఎంటి పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కొరకు సంవత్సరం గుర్రపు డెక్క తొలగింపు మెయింటెనెన్స్ దక్కిన కాంట్రాక్టర్ చెరువులో గుర్రపు డెక్క ఒకసారి పూర్తిగా తొలగించి సుమారు నాలుగు ఐదు నెలల క్రితం ఎప్టిసి యంత్రాన్ని హెచ్ఎంటి చెరువు నుంచి వేరే చెరువుకు తరలించడం జరిగింది. అప్పటినుండి చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించి మెయింటెనెన్స్ చేసే నాధుడే కరువయ్యారు.ఇదే విషయమై ఎంటమాలజీ ఎస్.ఈ.మాధవరెడ్డిని హెచ్ఎంటి చెరువు వద్దకు శనివారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించాలని కోరారు. గుర్రపు డెక్క తొలగింపు కాంట్రాక్టును ఇంజనీరింగ్ అధికారులు చూస్తున్నారని తెలియజేశారు. చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగించే వరకు కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించవద్దని ఎల్బీనగర్ ఇంజనీరింగ్ ఎస్ఈ. అశోక్ రెడ్డికి ఫోన్లో కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయి జన శేఖర్,విట్టల్ యాదవ్,కట్ట బుచ్చన్న గౌడ్,మోహన్ రెడ్డి,ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మక్బూల్, నర్సింగ్ రావు వాసు,వీరాంజనేయులు, రవీందర్ రెడ్డి రామరాజు బాల్ రెడ్డి,సుభాస్కర్, యాదగిరి రెడ్డి చంద్రశేఖర్ కొండయ్య ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో శిశుమందిర్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**వ్యాపారుల నిరసనల మధ్య,పోలీసు బందోబస్తుతో కొనసాగింపు..**

**బెల్లంపల్లి,డిసెంబర్20(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని శిశుమందిర్ రోడ్డుపై చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి.60 ఫీట్ల వెడల్పుతో చేపట్టిన ఈ పనులను మున్సిపల్ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య కొనసాగించారు.రోడ్డు విస్తరణతో తమ దుకాణాలు,భవనాలకు నష్టం జరుగుతుందంటూ నిర్వాసితులు,వ్యాపారులు పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు.60 ఫీట్ల బదులు40 ఫీట్లకే విస్తరణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తూ జేసీబీ యంత్రాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్తో వ్యాపారులు తీవ్ర వాగ్వాదానికి దిగారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం 60 ఫీట్లకు తగ్గకుండా రోడ్డు విస్తరణ చేపడతామని కమిషనర్ ఖరాఖండిగా స్పష్టం చేశారు.రోడ్డు వెడల్పు తగ్గించడం తన పరిధిలో లేదని తేల్చిచెప్పారు. ఒకరోజు సమయం ఇస్తున్నామని విస్తరణ పనులకు సహకరించాలని వ్యాపారులను నచ్చచెప్పారు. సహకరించక పోతే రేపటి నుంచి పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు మధ్య పనులు కొనసాగిస్తామని హెచ్చరించారు. దీంతో చేసేదేమీలేక వ్యాపారులు తమ నిరసనను విరమించారు. అప్పటికే అధికారులు శిశుమందిర్ పాఠశాల ప్రహరీ గోడను కూల్చివేశారు.రోడ్డు విస్తరణ పనులు సవ్యంగా సాగేందుకు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు,తాండూర్ సీఐ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్,బెల్లంపల్లి టూటౌన్ ఎస్సైసిహెచ్ కిరణ్ కుమార్తో పాటు ఎస్సైలు, పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహించారు.



## పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!

**భావోద్వేగానికి లోనయ్యారు. మంత్రి**



**పొంగిలేటి,ఖమ్మం,డిసెంబర్20(సూర్య రేఖ)**రాజకీయం అంటే కేవలం పదవులు...అధికార దర్పం మాత్రమే కాదు..అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు.పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ..తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది.శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

**అధికార హోదా మరచి..**

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్ను పక్కన పెట్టారు.తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు.సాధారణ కార్యకర్తలు,ఇతర నాయకులతో కలిసి స్మశానవాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని,అభిమానాన్ని చాటుకున్నారు.ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా,తన అనుచరుడి కోసం పాడే పట్టి..కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

**పాలేరు శోకసంద్రం.**

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది.వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి."పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## తండ్రి పంచాయతీ గుమస్తా కూతురు సర్పంచ్




**ఖమ్మం,డిసెంబర్20(సూర్య రేఖ)**కల్లూరు మండల పరిధిలోని కొర్ల గూడెం గ్రామపంచాయతీ ఇటీవల ఎస్సీ రిజర్వేషన్ అవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది పంపు ఆపరేటర్ మోదుగు రామయ్య గ్రామపంచాయతీలో గత 25 సంవత్సరాల నుండి పంపు ఆపరేటర్ గా,ఇంటి పన్ను వసూలు చేయటం నిర్వహిస్తున్నాడు.రామయ్యకు ముగ్గురు అమ్మాయిలు,కరోనాలో భార్య మృతి చెందటంతో తన మొదటి కూతురు,రెండవ కాన్పు ఇద్దరు కవల పిల్లలు వారికి ధైర్య సాహసాలు చెబుతూ తాను పంచాయితీ విధులు నిర్వహిస్తూ,పిల్లల పోషణ చూసుకుంటూ ఉన్నతమైన చదువులు చదివిస్తున్నాడు.పెద్ద కూతురు నాగజ్యోతి 10వ తరగతి వరకు చదివి తల్లి లేనందువలన ఇంటి పనులు చూసుకుంటూ కవ్వానులైన ఇద్దరు చెల్లెలను మంచి చెడు చూసు కుంటుంది.తండ్రికి ఎటువంటి ఆస్తుపాస్తులు లేకున్నా గ్రామపంచాయతీ లో పంపు ఆపరేటర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కవల పిల్లలిద్దరిని ఒక పాప బీటెక్,ఇంకొక పాప పీజీ చదివిస్తూ ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ అవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశంతో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి 279 ఓట్ల మెజార్టీతో గెలుపొంది గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికయ్యారు.వీరిని గ్రామస్తులందరూ అభినందించారు.

## ఈ నెల 29వ తారీఖు నుండి ప్రజావాణి యధాతథం..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్20 (సూర్యరేఖ)**2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025లో గెలుపొందిన సర్పంచ్,వార్డు సభ్యులు ఈ నెల22వ తారీఖున ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని,ఈ కారణంగా ఈనెల 22వ తారీఖు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తూ ఈ నెల 29వ తారీఖు నుండి యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# జాతీయ రహదారుల భద్రత మాసోత్సవాలు 2026ను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,డిసెంబర్20 (సూర్యరేఖ)**రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్గా,రోడ్లుడభవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్వీనర్గా వ్యవహరిస్తున్నారు.ఈ సమావేశానికి అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగు పరచడం ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ట్రాఫిక్ నియమాల అమలు,బ్లాక్ స్పాట్ల గుర్తింపు తక్షణ సవరణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి నెల4వ తేదీన రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సంబంధిత శాఖల ఉన్నతాధికారుల హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ,రోడ్డు భద్రతా చర్యలు,బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించాలని రాష్ట్రస్థాయి అధికారులు సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జనవరిలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేసేందుకుప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.




# శాలువాల చాటున సర్పంచ్‌ల సకల బాధలు

**గ్రామ్య ప్రతినిధులు.... గెలుపు గోళం..సర్పంచ్‌ల బతుకు దారుణం.**

**ఓటు వేసినోడికి ఒక గోస..గెలిచినోడికి అంతా తికమకల యాస...సర్పంచ్ పదవి అంటే ఇప్పుడు ముళ్ల కిరీటం,**

**ఖర్చుపై వ్యంగ్యం..గెలిచినప్పుడు వేసిన పూలదండల కంటే,అప్పుల వాళ్లు వేసే ప్రశ్నలే గుండెల్లో దడదడలు.**

**నేతల వ్యూహంపై..రాజకీయ చదరంగంలో పావులుగా మారిన సర్పంచ్‌లు.. వేటగాళ్ల బుట్టలో చిక్కి లెక్కలకు మాత్రమే పరిమితమవుతున్నారు.....**

**అభివృద్ధికి నిధులు రావు కానీ,పార్టీ కండువాలు మార్చడానికి పిలుపులు మాత్రం ఆగవు....నిధులు లేక,నీడ దొరకక,అప్పుల ఊబిలో కూరుకుపోయిన సర్పంచ్‌లు..!**

**ఇప్పుడు గెలిచినందుకు గర్వపడాలో..?ఓడిపోయి ఉంటే బాగుండు అని బాధపడాలో..? అర్థం కాని స్థితిలో ఉన్నారు.**

నాడు ఓట్ల కోసం వేట..నేడు సీట్ల కోసం వేట.. ఆనాడు నాయకులు ప్రజల ఓట్ల కోసం వేట సాగించారు.నేడు గెలిచిన ప్రజాప్రతినిధులను తమ పార్టీ గూటికి చేర్చుకోవడానికి వేట కొనసాగుతోంది.బుట్టలో పడ్డారా సరే..లేదంటే పిలిచి మరీ 'వల' విసురుతున్నారు.గెలిచాక రాజకీయాల్లో సర్పంచ్ ల కొత్త పుంతలు,పొంతన లేని బాధలు,తెలంగాణ రాజకీయం ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది.గెలిచిన సర్పంచ్‌లు,వార్డు సభ్యులు ఆనందంగా ఉన్నారో లేదో తెలియదు కానీ,వారిని 'బుట్టలో' వేసుకునే వేటగాళ్లు మాత్రం చాలా ఉత్సాహంగా ఉన్నారు.రాజకీయ చదరంగంలో గెలిచిన ప్రతినిధులను పావులుగా వాడుకుంటున్న తీరు ఇప్పుడు చర్చనీయాంశమైంది.బుట్టలో వేయడం..సోషల్ మీడియాలో పెట్టడం,ఎన్నికల ఫలితాలు రాగానే మొదలైంది అసలు వేట.గెలిచిన వారు స్వచ్ఛందంగా వస్తే 'శాలువా' కప్పుతారు.రాకపోతే 'పిలిపించుకొని' మరి వల వేస్తున్నారు.చివరకు సర్పంచ్ చేతిలో బొకే పెట్టి,ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టే వరకు ఈ 'వేటగాళ్ల' ఆకలి తీరడం లేదు.మేము ప్రజల కోసం గెలిచామా..? లేక ఈ నేతల లెక్కల్లో అంకెలుగా మారడానికా..? అని సర్పంచ్‌లు లోలోపల మధనపడుతున్నారు. ఒకవైపు అప్పులు..మరోవైపు అక్షింతలు..సర్పంచ్ పదవి అంటే అధికారం అనుకుంటే పొరపాటే..అది అప్పుల కుప్ప అని గెలిచిన వారికే అర్థమవుతోంది.ఖర్చుల తిప్పలు..ఎన్నికల్లో పెట్టిన ఖర్చు కొండంత..చేతిలో ఉన్న నిధులు గోరంత. అప్పు ఇచ్చిన వాడు ఇంటి ముందు తిష్ట వేస్తుంటే,ఆ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని స్థితి.పార్టీ మార్పు గుబులు: ఓట్లు వేసిన ప్రజల వద్దకు వెళ్తే పార్టీ ఎందుకు మార్చావు..? అని నిలదీస్తారేమో అన్న భయం.వారి ప్రశ్నలకు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కాని బాధ,పోనీ పార్టీ మారకపోతే,పైనున్న 'లీడర్లు' అభివృద్ధి నిధులు ఆపేస్తారేమో అన్న ఆందోళన. శాలువా చాటున కన్నీళ్లు:స్థానిక నేతలతో ఫోటోలు దిగుతున్నప్పుడు సర్పంచ్‌ల మొఖాల్లో కనిపిస్తున్నది చిరునవ్వు కాదు..అది ఒక రకమైన నిస్సహాయత.శాలువా కప్పుకోకపోతే గ్రామంలో అడుగు ముందుకు పడదు..కప్పుకుంటే ప్రజల్లో పరువు ఉండదు. గెలవడం ఏమో కానీ,గెలిచాక పడుతున్న ఈ 'బాధ..బాధ..బాధ' వర్ణనాతీతం.×తీరని ప్రశ్నలు. గ్రామ ప్రజలు అభివృద్ధి కోసం ఓట్లు వేశారు.కానీ సర్పంచ్‌లు మాత్రం నేతల లెక్కల్లో 'బలప్రదర్శన' వస్తువులుగా మారిపోయారు.అప్పు తీరే దారి కనిపించక,ఆత్మగౌరవం నిలుపుకోలేక సర్పంచ్ లు సతమతమవుతున్నారు.పదవి దక్కినా.. మనశ్శాంతి మాత్రం దక్కలేదు.గెలుపు సంబరం ముగిసింది. గుబులు మొదలైంది. సర్పంచ్‌ల 'వల'లో చిక్కిన అభివృద్ధి:×ఎన్నికల నగారా మోగకముందే గ్రామాల్లో రాజకీయ సెగలు రాజుకున్నాయి. అయితే,ఈ సారి పరిస్థితి భిన్నంగా ఉంది.ఓట్లు వేయించుకోవడం ఒక ఎత్తయితే,గెలిచిన తర్వాత తమ ఉనికిని చాటుకోవడం,అప్పుల ఊబి నుంచి బయటపడటం సర్పంచ్‌లకు పెద్ద సవాలుగా మారింది.గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు మెంబర్లను తమ వైపు తిప్పుకోవడమే లక్ష్యంగా 'వల' పన్నుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. స్వచ్ఛందంగా వస్తే సరే,లేదంటే పిలిపించుకొని మరీ తమ గూటికి చేర్చుకుంటున్నారు.ఈ క్రమాలను సోషల్ మీడియాలో ఫోటోలతో సహా ప్రదర్శిస్తూ తమ బలాన్ని చాటుకుంటున్నారు. కానీ,ఆ శాలువాల చాటున ఉన్న సర్పంచ్‌ల ముఖాల్లో చిరునవ్వు కంటే భయమే ఎక్కువగా కనిపిస్తోంది.అప్పుల కుప్ప..అభివృద్ధి ఎక్కడ.? సర్పంచ్ ఎన్నికలంటేే ఈ రోజుల్లో సామాన్యమైన విషయం కాదు.లక్షల రూపాయల ఖర్చు,మద్యం



విందులు..వెరసి గెలిచిన అభ్యర్థి నెత్తిన భారీ అప్పుల భారం పడుతోంది.గెలవక ముందు అప్పుల బాధ,గెలిచాక ఆ అప్పులు ఎలా తీర్చాలని ఓ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.నాడు ప్రభుత్వ నిధుల విడుదల ఆలస్యం కావడం పెండింగ్ బిల్లులు రాకపోవడంతో సొంత ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీ సర్పంచ్ ల బాధలు వింటూ వాపోతున్నారు. ప్రజలకు ఏ ముఖం చూపాలి.? మరోవైపు,పార్టీల మార్పిడి సర్పంచ్‌లకు కత్తిమీద సాములా మారింది.నైతిక సంఘర్షణ..ఒక గుర్తుపై గెలిచి అధికార పార్టీ లేదా బలమైన నేతల ఒత్తిడితో జెండా మార్చాల్సి వస్తోంది.ప్రజల తిరస్కారం: తమను నమ్మి ఓట్లేసిన గ్రామస్థులు,పార్టీ మార్పును చూసి ఎక్కడ చీదరించుకుంటారో అని సర్పంచ్‌లు భయపడుతున్నారు.అభివృద్ధి ఆశ: స్థానిక లీడర్ల వద్ద శాలువాలు కప్పించుకోకపోతే గ్రామానికి నిధులు రావని,అభివృద్ధి కుంటుపడుతుందనే భయం వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఎన్నికల ఖర్చుల బాధ ఒకవైపు, స్థానిక నేతల వలల నుంచి తప్పించుకోలేక మరోవైపు,సర్పంచ్ పదవి అంటే ఇప్పుడు 'ముళ్ల కిరీటం'గా మారింది.గెలిచిన ఆనందం కంటే,రాబోయే ఐదేళ్లు ఎలా వెళ్లదీయాలి,అప్పులు ఎలా తీర్చాలి ప్రజల నిందల నుంచి ఎలా తప్పించుకోవాలనే 'బాధ'లే మిగిలాయి.రాజకీయ వేటగాళ్ల లెక్కల మధ్య సామాన్య సర్పంచ్ బలిపశువు కాకూడదని ఆశిద్దాం...! ఖమ్మం,(సూర్య రేఖ) మీ రిపోర్టర్ రాథోడ్ శ్రీనివాస్

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు తప్పవు

**మున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)**నారాయణపేటజిల్లా మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్గా విధులు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మఖ్తల్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న పరిపాలనా పనులు,అభివృద్ధి కార్యక్రమాలు పారిశుధ్య నిర్వహణ,ఆదాయ వసూలు,ప్రజా సమస్యల పరిష్కారం అంశాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ అనే ప్రధాన అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రకటనల పై విధించబడే ఫీజుల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఏఈ,మున్సిపల్ మేనేజర్ తో పాటు వివిధ విభాగాల అధికారులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.




## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహించాలి.

**జిల్లా ఇన్చార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)**తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా జిల్లా రైతులను ప్రోత్సహించాలని జిల్లా ఇన్ ఛార్జీ కలె క్టర్ సంచిత్ గంగ్వర్ అన్నారు.పీడీ ఆత్మా నారాయణపేట ఆధ్వర్యంలో సమగ్ర పంటల యాజ మాన్యంపైన,సమగ్ర ఎరువులు యాజమాన్యం - విస్తరణ పద్ధతుల పైన,ఎరువులు, విత్తనములు-పురుగుమందుల చట్టాలపైన సంబంధిత విషయ నిపుణులతో 2023-24 సంవత్సరంలో 39 మంది విత్తన,48 మంది పురుగుమందుల డీలర్లకు 48వారాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులలో ప్రొఫె సర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు,కేంద్రీయ మెట్ట పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు,కృషి విజ్ఞాన కేంద్రం మ దనాపూర్ శాస్త్రవేత్తలు,హాజరై తర్ఫీదునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం 80 థియరీ క్లాసులతోపాటు 8 క్షేత్ర పర్యటనలు నిర్వహించారు.ప్రతి నాలుగు వారాలకు ఒకసారి ఇంటర్నల్ టెస్టులు,మిడ్ టర్మ్ ఎగ్జామినే షన్ తో పాటు,ఫైనల్ ఎగ్జామ్ నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ఎక్స్టె న్షన్ మేనేజ్మెంట్ సంస్థ వారు సర్టిఫి కెట్స్ జారీ చేయగా,ఇందులో ఒకరు డిస్టింక్షన్,32 మంది మొదటి శ్రే ణులు ,6 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత సాధించిన డీలర్లకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఇన్ ఛార్జీ కలెక్టర్ మాట్లాడుతూ...ప్రతి డీలరు శిక్షణలో నేర్చుకున్న అంశాలను రైతులకుఉపయో గపడే విధంగా చేయాలని కోరారు.తక్కువ ఖర్చు తోటి అధికదిగుబడి,అధిక లాభాలు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

## చందమామకు బదులుగా సెల్ ఫోన్ మామ..

**పిల్లల సహజ జ్ఞానాన్ని హరిస్తున్న సెల్ ఫోన్లు**

**ఏరియా జిఎం రాధాకృష్ణ**






**మందమర్రి,డిసెంబర్20(సూర్యరేఖ)**చిన్నపిల్లలకు తల్లి చందమామను చూపిస్తూ అన్నం తినిపించే రోజులు పోయి సెల్ ఫోన్ మామను చూపించి ఏడుపు మాన్పించే రోజులు వచ్చాయని దీంతో చిన్నారుల్లో సహజ జ్ఞానాన్ని సెల్ ఫోన్లు హరిస్తున్నాయని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని కేకే 1డిస్పెన్సరీలో శనివారం నిర్వహించిన వెల్ బేబీ షోను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... సెల్ ఫోన్లు చిన్నారుల సహజజ్ఞాన తృష్ణను హరిస్తున్నాయని అన్నారు.ప్రకృతి పరిశీలన, పరిసరాల పరిచయాలు పసిపిల్లలకు మేలు చేస్తాయని అన్నారు.తల్లిదండ్రులు ఆదిశగా ఆలోచన చేయాలన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలంటే గతంలో చెడు అభిప్రాయం ఉండేదని కానీ నేడు దేశ విదేశాల్లో మంచి స్థానాల్లో కొనసాగుతున్నారన్నారు. గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి సైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ఏరియా హాస్పిటల్ డీవైసీఎమ్ఓ డాక్టర్ మధు,కేకే 1డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ కె.నాగేశ్వర్ రావులు పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.పిల్లల వైద్యులు శైలజ మాట్లాడుతూ... శారీరక ఎదుగుదల మాత్రమే కాకుండా మానసిక ఎదుగు దలకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.ఈ పోటీలో 40మంది పిల్లలు పాల్గొనగా,ఇందులో గెలుపొందిన వారికి నెల 23వ తారీఖున జిఎమ్ కార్యాలయంలో జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుక కార్యక్రమాలలో బహుమతులు అందచేస్తున్నట్లు తెలిపారు.వెల్ బేబీ షో పానెల్ డాక్టర్లుగా డాక్టర్ శైలజ (పీడియాట్రిషన్), డాక్టర్ శ్రీజలు వ్యవహారించగా,ఈ కార్యక్రమంలో ఏరియా సేవ అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, డీజీఎమ్(పర్సనల్)సిహెచ్ అశోక్,సీనియర్ పర్సనల్ అధికారి బొంగోని శంకర్ లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సమాజం సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### భారత వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ..

**డాక్టర్ సతీష్ చౌహాన్రాజేంద్రనగర్, డిసెంబర్ 20 (సూర్యరేఖ)**భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నవజ్యోతి యూత్ రాజేంద్రనగర్ గ్రౌండ్లో ప్లాస్టిక్ వాడడం ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు డాక్టర్ సతీష్ చౌహాన్ తెలిపారు. స్వచ్ఛతను జీవన విధానంగా సమాజం మార్చుకునేందుకు ఉద్యమస్థాయిలో ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా స్వచ్ఛతపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మన ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు కంకణబద్దులు కావాలన్నారు. స్వచ్ఛతతో పరిసరాల పరిశుభ్రతతోపాటు



ఆరోగ్యం,కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సతీష్ చౌహాన్,సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్,యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్లు నిర్వహించారు. అనంతరం ప్రజలకు వంద మందికి బ్యాగులు అందించారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పర్య వేక్షించిన కలెక్టర్లు







**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్20 (సూర్యరేఖ)**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈనెల 24న నారాయణపేట జిల్లా కోస్గి పర్యటన సందర్భంగా శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24న,కోస్గి పట్టణంలోని లక్ష్మి నర్సింహాగార్డెన్స్ లో నిర్వహించే కొడంగల్ నియోజకవర్గంలో 8 మండలాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని,సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని కలెక్టర్లు అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా వారు కోస్గి పట్టణంలోని లక్ష్మినర్సింహా గార్డెన్స్ లో సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈనెల 24న మధ్యాహ్నం 2గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో కోస్గి పట్టణానికి చేరుకుంటారని హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు ఎమ్మెల్యేలు విఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, వీఐపీలతో పాటు అధికారులు, కార్యక్రమానికి వచ్చే సర్పంచులు,వార్డు సభ్యులకు మధ్యాహ్న భోజనం గార్డెన్స్ ఆవరణలోనే ఏర్పాటు చేయాలని తెలిపారు.కొడంగల్ నియోజకవర్గంలోని మొత్తం 8 మండలాలకు సంబంధించిన సర్పంచులు,వార్డు సభ్యులు,వారి కుటుం బసభ్యులు అంత కలిపి 3వేలమంది ఉంటారని అందుకు సంబంధించిన ఫంక్షన్ హాల్ వేదిక ముందు మండలాల వారీగా సర్పంచులకు కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. నియోజక వర్గంలోని సర్పంచులు,వార్డు సభ్యులు 24న మధ్యాహ్నం12 గంటల లోపు కోస్గికి చేరుకునే విధంగా ఆయా మండలాల ఎంపీడీవోలు పక్కగా ఏర్పాటు చేసుకోవాలని అలాగే ఫంక్షన్ హాల్ ఆవరణలోనే భోజన వసతి ఉంటుందని,1:30 గంటలలోపు భోజన కార్యక్రమం ముగించి అందరిని అవతలి వైపు మార్గం నుంచి ఫంక్షన్ హాల్ కు చేరుకు నేలా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు.ముఖ్యమంత్రి కోస్గికి చేరుకు న్న మొదలు నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడ ఏచిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ,ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించారో వారు సమన్వయంతో సమర్ధవంతంగా వాటిని నిర్వర్తించాలన్నారు. శాఖల వారీగా అధి కారులకు కేటాయించిన విధులు,బాధ్యతలను నారాయణపేట జిల్లా ఇన్చార్జీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చదివి వినిపించారు. అనంతరం కలెక్టర్లు ఫంక్షన్ హాల్ వేదిక,సీఎం వచ్చే మార్గం,వీఐపీ వాహనాల పార్కింగ్ సర్పంచులు వచ్చే వాహనాల, పార్కింగ్,భోజనం ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు.పోలీసుశాఖ పరంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముఖ్యంగా పటిష్ట భద్రత ఏర్పాట్లను చేస్తామని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.అనంతరం కలెక్టర్లు అభివృద్ధి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో గంట పాటు సమీక్ష జరిపి నిర్ణీత సమయంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆర్డిఓ రామ్ చందర్ నాయక్,వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి,ఎస్ డీసీ రాజేందర్ గౌడ్ డిఆర్డిఓ మొగులప్ప,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, జిల్లా వ్యవసాయ శాఖఅధికారి జాన్ సుధాకర్, పీ.ఆర్ ఈఈ హిర్యా నాయక్,వికారాబాద్ డిపివో, రెండు జిల్లాలకు చెందిన అన్ని శాఖల జిల్లా అధికారులు కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ఆయా మండలాల ఎంపీ డీవోలు,పాల్గొన్నారు.

# సర్పంచ్ గా తండ్రి గెలుపు..కుమారుడు భిక్షాటన







**ఝూన్సీలింగాపూర్ గ్రామంలో అరుదైన ఘటన,**
**మాట విలువను చూపించిన యువకుడు**

**రామాయంపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** రామాయంపేట మండలం,ఝూన్సీలింగాపూర్ గ్రామంలో మాటకు నిలబడిన అరుదైన ఘటన చోటుచేసుకుంది.రాజకీయాల్లో హామీలు కేవలం మాటలదాకా పరిమితమైపోతున్న ఈ కాలంలో, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ద్వారా గ్రామ యువకుడు భాస్కర్ ఒక కొత్త సందేశాన్ని పంపాడు..ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామానికి చెందిన మానేగల్ల రామకృష్ణయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకృష్ణయ్య గెలిస్తే తాను గ్రామమంతా భిక్షాటన చేస్తానని ఆయన మూడవ కుమారుడు భాస్కర్ గ్రామ పెద్దల సమక్షంలో హామీ ఇచ్చాడు. గ్రామస్తుల మద్దతుతో రామకృష్ణయ్య బంపర్ విజయం సాధించడంతో మాట నిలబెట్టే సమయం వచ్చింది.హామీని మరచిపోకుండా రాజకీయాల్లో అరుదైన నిబద్ధతను ప్రదర్శిస్తూ,సంప్రదాయ దుస్తులు ధరించి భాస్కర్ గ్రామ వీధుల్లో భిక్షాటన నిర్వహించాడు.సాయంత్రం వరకు గ్రామమంతా తిరుగుతూ భిక్ష తీసుకుంటూ తన మాటకు నిలబడ్డాడు.ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన గ్రామస్తులు ఆశ్చర్యంతో పాటు గర్వానుభూతిని వ్యక్తం చేశారు.రాజకీయ వేదికల్లో తరచూ వినిపించే హామీలు మరిచిపోతున్న ఈ రోజుల్లో వ్యక్తిగతంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఒక అద్భుత ఉదాహరణ అని గ్రామ పెద్దలు అన్నారు.భిక్షాటన చేసిన భాస్కర్ గ్రామంలో చర్చనీయాంశంగా మారడమే కాకుండా, యువతకు ఒక విలువైన సందేశాన్ని ఇచ్చాడు. మాట అంటే మాటే, బాధ్యతైతే ఆచరణే అనే సందేశాన్ని ఇచ్చిన ఈ ఘటన సోషల్ మీడియాలో కూడా వైరల్ అవుతోంది.కుటుంబ గౌరవం, సంప్రదాయ విలువలపట్ల నిబద్ధతను ప్రతిబింబించే ఈ అరుదైన సంఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తోంది.రాజకీయ రంగంలో ప్రతిసారీ మాట నిలబెట్టుకుంటే దేశం మారిపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.. ఝూన్సీలింగాపూర్ గ్రామం నేడు మాటల విలువను మరోసారి ప్రపంచానికి చూపించింది..

## కామారెడ్డి జిల్లాలో చిరుత సంచారం ఆందోళనలో ప్రజలు..



**కామారెడ్డి,డిసెంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం మోతే గ్రామ శివారులో చిరుత పులి మరోసారి కలకలం సృష్టించింది.స్థానిక వ్యవసాయ క్షేత్రంలో రైతు మల్లేష్ కు చెందిన లేక దూడపై చిరుత దాడి చేసి చంపేసింది వరుసగా మూగజీవాలపై దాడులు జరుగుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. లింగంపేట మండలంలోని మోతి గ్రామానికి చెందిన రైతు మల్లేష్ తన వ్యవసాయ క్షేత్రం వద్ద లేక దూడను కట్టేయగా అర్ధరాత్రి సమయంలో చిరుత దాడికి తెగబడింది. ఉదయం గమనించిన రైతు స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ వెటర్నరీ వైద్యాధికారులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి లేక దుడకు పోస్టుమార్టం నిర్వహించి నిర్వహించారు.ఫారెస్ట్ అధికారుల వెతుకులాట చిరుత ఆచూకీ కోసం అటవీశాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం కనిపించకపోవడంతో అటు అధికారులు ఇటు ప్రజల్లో టెన్షన్ పెరుగుతుంది. పొలాలకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.గత వారం రోజుల్లో కామారెడ్డి జిల్లాలో చిరుత పులిదాడికి ఆరు దూడలు బలయ్యాయి.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం..

**అచ్చంపేట గ్రామ సర్పంచ్ కత్తెర రేణుక రమేష్,ఉప సర్పంచ్ జవాజీ శశికాంత్**



**మాసాయిపేట,డిసెంబర్20(సూర్యరేఖ)** అచ్చంపేట గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అచ్చంపేట గ్రామ సర్పంచ్ కత్తెర రేణుక రమేష్ అన్నారు.మాసాయిపేట మండలంలోని అచ్చంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా కత్తెర రేణుక రమేష్,లు అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాపై నమ్మకంతో భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా అచ్చంపేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.బుధవారం రాత్రి ఓట్ల లెక్కింపు సందర్భంగా భారీ విజయం సాధించిన సర్పంచ్ రేణుక రమేష్,ఉప సర్పంచ్ శశికాంత్ లను గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా సన్మానించి,రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గుంతల మయంగా మారిన సిరిసిల్ల రోడ్డు..

**పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు..**



**కామారెడ్డి,డిసెంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా సిరిసిల్ల రోడ్లో రోడ్లన్నీ గుంతల మాయంగా మారాయి.అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట చిన్న చిన్న యాక్సిడెంట్లు అవుతున్నాయ.అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు చూస్తున్నారు.జిల్లా కలెక్టర్ ప్యాచ్ వర్క్ లకు టెండర్లు పిలిచి పనులు అప్పజెప్పారు.కానీ గుత్తేదారుడు మాత్రం తూతూ మంత్రంగా 40ఎంఎం కంకర కంకర మీద డస్ట్ పోసి అలాగే వదిలేశారు.వాస్తవానికి కంకర వేసి డస్ట్ వేసి వాటిపై డాంబర్ రోడ్డు రూరల్ తో తొక్కించి బీటీ వెయ్యాలి కానీ గుత్తేదారుడు మాత్రం అలాగే వదిలేశాడు.అది కాస్త మూడు నాలుగు ముచ్చటగానే మిగిలింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

**రాష్ట్ర రోడ్డు రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






**మంచిర్యాల,డిసెంబర్20(సూర్యరేఖ)** రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రవాణా శాఖ,రోడ్ల భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డి.జి.పి.మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు,అదనపు కలెక్టర్లు,ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మాసోత్సవాలు - 2026లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి.రవాణా శాఖ,విద్యాశాఖ, పోలీస్ శాఖ,జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని,ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు,ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...రహదారి భద్రత కొరక రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారినవ్?..రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను నిలదీసిన మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్

**ఫిరాయింపు ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ అప్రజాస్వామికం..**
**స్పీకర్ తీరుపై బీఆర్ఎస్ ఫైర్**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 20(సూర్యరేఖ)** ఫిరాయింపు ఎమ్మెల్యేలకు శాసనసభ స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడం అప్రజాస్వామికం అని మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మండిపడ్డారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ...అభివృద్ధి కోసమే తాము కాంగ్రెస్‌లో చేరినట్టు ఫిరాయింపు ఎమ్మెల్య టి.ప్రకాష్ గౌడ్ గతంలోనే చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కాంగ్రెస్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగలేదని,రైతులను మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎవరి అభివృద్ధి కోసం పార్టీ మారావని ఎమ్మెల్యేని నిలదీశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? లేదా నీ సొంత అభివృద్ధి కోసమా అని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫాంతో పోటీచేసి గెలిచాక పార్టీకి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెన్నుపోటు పొడిచారన్నారు. నేను కాంగ్రెస్‌లో ఎందుకు చేరతానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చెప్పిన విషయాన్ని ఎస్.వెంకటేష్ గుర్తుచేశారు. మరి ఇవాళ ఎవరి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లావని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ని ఎస్.వెంకటేష్ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమా? నీ సొంత అభివృద్ధి కోసమా?ఎందుకు పార్టీ మారవని నిలదీశారు. ఈ 22 నెలల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి జరిగిందని అడిగారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గానికి కొత్తగా ఒక్క రూపాయి అయినా మంజూరయ్యిందా అని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల ముందు ఎన్నెన్నో మాటలు చెప్పారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి దగ్గర ఉండి. బీఆర్ఎస్‌లోనే ఉన్నానని సన్నాయి నొక్కులు నొక్కితే ఎవరు నమ్ముతారని అన్నారు. సుప్రీంకోర్టు మాత్రం సీరియస్‌గా ఉందని అన్నారు. పార్టీ మారిన నీవు రాజీనామా చేయకతప్పదు..ఉప ఎన్నిక రాక తప్పదని స్పష్టం చేశారు.పెద్దనాయకులు పార్టీని వదిలి పెట్టినప్పటికీ చాలామంది ఇక్కడే ఉన్నారని తెలిపారు.బలమైన సర్పం కూడా చలిచీమల చేతచిక్కి సచ్చినట్లు..ఇవాళ బలవంతుడిగా కనిపించే ఎమ్మెల్యే గానీ.. కాంగ్రెస్ గానీ.. మీ దెబ్బకు దిగిరాక తప్పదని అన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ 66%.సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంది

**పార్టీపై అబాండాలు వేయడం మానండి .**



**వనపర్తి :** గతంలో మీరు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ కౌన్సిలర్ సత్యమ్మ శరవంద టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్ గంధం కృష్ణ బాబు ఈరపోగు శ్రీనివాసులు ఆర్ పి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొన్న జరిగినటువంటి మూడో విడతల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66% కైవసం చేసుకుంది అది తట్టుకోలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ భుజాలను తామే తరుముకుంటూ శభాష్ అనుకుంటున్నారు తమ పార్టీ ఆ విధంగా సంతృప్తి పడితే మాకు అభ్యంతరం ఏం లేదు అదేవిధంగా మీ కార్యకర్తలను మీ నాయకులను ఇలా ప్రోత్సహించుకుంటే మాకు అభ్యంతరం లేదు మీ పార్టీ బతకాలి కనుక మీరు ఆ విధంగా మాట్లాడుకుంటే మాకు అభ్యంతరం ఏం లేదు ప్రెస్ మీట్ పెట్టుకోకపోతే ఊరేగండి.మీ కార్యకర్తలను సంతృప్తి పరచడానికి ప్రెస్ మీట్ లు పెట్టుకోండి మాకీ మాభ్యంతరం లేదు కానీ కాంగ్రెస్ పార్టీ పైన అబండాలు వేసి అబద్దాలకు మీకు డాక్టరేట్ ఇచ్చిన తక్కువే మీరు ఏదో సాధించారని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు బూటక హామీలు ఇవ్వడంలో టిఆర్ఎస్ డాక్టర్ పొందింది మేము ఇచ్చిన ఆర్ గ్యారెంటీ ల గురించి మా నాయకులు ప్రతి వేదిక పైన చెబుతున్నారు మీరు అది గమనిస్తా లేరు కెసిఆర్ కంటి వెలుగు అద్దాలు పెట్టుకుని తిరిగే మీరు ఆ అద్దాలు తొలగిస్తే మేము ఏం చేస్తున్నామనేది కనిపిస్తాది ఆరు గ్యారెంటీలలో రైతు రుణమాఫీ 200 ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కెసిఆర్ కుటుంబం తినే సన్న బియ్యం పేద ప్రజలకు అందిస్తున్నాము ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నాము కెసిఆర్ కంటి వెలుగు అద్దాలను తొలగించి చూస్తే అన్ని కనిపిస్తాయి మా నాయకుడు ఇవ్వని గ్యారంటీలు కూడా ప్రతి వేదిక పైన చెబుతున్నాడు మహిళలకు 2500 వృద్ధాప్య పెన్షన్లు పెంచవలసి ఉందని అదేవిధంగా తులం బంగారు ఇంకా ఇవ్వనివి ప్రజా వేదికల్లో మా వనపర్తి శాసనసభ్యులు ప్రదేపదే చెబుతున్నాడు అది అతి త్వరలోనే మా ప్రభుత్వం నెరవేరుస్తుంది మీరు గతంలో పార్లమెంటులో 1200 మంది ఉద్యమకారులు బని దానం చేసుకున్నారని పవిత్రమైన పార్లమెంటులో చెప్పారు. మీరు ఎంతమంది అమరులకు మీరు చెప్పిన పథకాన్ని అందించారు 1200 మంది అని చెప్పి కేవలం 420 మందికి మాత్రమే లబ్ధి చేకూర్చారు మిగతా 800 మంది ఎక్కడికి పోయారు మీ ప్రభుత్వం ఉన్నప్పుడు మీరు కేసీఆర్ ఇచ్చిన హామీలు కొన్ని వందల హామీలు ఉన్నాయి అందులో 10 సంవత్సరాలలో 10% కూడా పూర్తి కాలేదు.అరే కృష్ణ నాయక్ నీవు గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని రేవంత్ అన్న ఇంటి దగ్గరికి వెళ్లి అక్కడ కూర్చొని డబ్బులు డిమాండ్ చేసింది నిజం కాదా ఆరోజు కాంగ్రెస్ నాయకుడితో జనాలను తీసుకురావడానికి డబ్బులు ఖర్చయి తావని మా కాంగ్రెస్ నాయకులతో డబ్బులు తీసుకెళ్లింది నిజం కాదా నీవు నీతులు చెప్తున్నావా డబ్బుకు ఎంతకైనా దిగజారే మనస్తత్వం నీది.నీవు ఉన్నది టిఆర్ఎస్ పార్టీలో మా పార్టీలో ఉండే సీనియర్ నాయకుడు నీతో ఎందుకు రంకు కొనసాగిస్తున్నావు నీకు సిగ్గు శరం లజ్జ ఒకటైన వీటిలో ఏ ఒక్కటైనా నీకు ఉందా నీలాంటి వెధవ నాయకులు గుట్టను చూసి మొరుగుతే గుట్ట కదలదు గుట్టకు ఏం కాదు కుక్కకు గుద దిగుతది.అయ్యా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీవు గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నావు ఆనాడు నీవు పారిశుద్ధ్య కార్మికులకు మూడు నాలుగు నెలలకు ఒకసారి జీతాలు ఇచ్చే వాడివి ఆ విషయం ఒకసారి నీవు గుర్తించుకో నీకు నీతులు వల్లించడం తప్ప నీతులు పాటించడం నీకు రాదు నిన్ను నమ్మి మీ నాయకుడు జిల్లా అధ్యక్షుడు పదవి మున్సిపల్ చైర్మన్ పదవి నీకు ఇస్తే నీవు అధ్యక్షునిగా ఉన్న నాలుగు నియోజకవర్గాలలో టిఆర్ఎస్ తన ఉనికి కోల్పోయిన నైతిక బాధ్యత వహించని నీవు నీతులు వల్లిస్తున్నావు నిన్ను నమ్మి మీ నాయకుడు నీకు ఎన్నికల బాధ్యతలు ఇస్తే నీకు ఇచ్చిన మద్యం కాటన్లు ఇతరులకు అమ్ముకునేది నిజం కాదా ఆ విషయం తెలిసి మీ నాయకుడు మీ చైర్మన్ పదవికి వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయించింది నిజం కాదా వనపర్తి మున్సిపాలిటీలో నీ అవినీతి ఎంత గొప్పది అంటే మున్సిపల్ పార్క్ స్థలం కూడా కబ్జా చేసి ఇల్లు కట్టింది నిజం కాదా పారిశుద్ధ కార్మికురాలిగా మీ చెల్లెలు పేరు పెట్టి ఆమె జీతాన్ని కాల్ చేసింది నిజం కాదా పేదవాళ్లతో రాజీవ్ చౌక్ లో డబ్బాలు వేయిస్తానని వీధి వ్యాపారులతో ఒక మనిషికి 50 వేల రూపాయలు తీసుకొని కాల్ చేసింది నిజం కాదా ఒక ఫంక్షన్ హాల్ యజమానితో 24 లక్షల రూపాయలు పర్మిషన్ పేరిట తీసుకొని ఆన్లైన్లో దమ్మీ ఎంట్రీ చూయించి మొత్తం రూపాయలు కాల్ చేసింది నిజం కాదా నీ బాగోతం నీ వైస్ చైర్మన్ బాగోతం ఎంత గొప్పది అంటే ఆఖరికి కుక్కల పేరు మీనా పందుల పేరు మీద చికెన్ వ్యర్థ పదార్థాల పైన మీరు తిన్న చికెన్ వేస్ట్ డబ్బులు కుక్కలు మరియు పందులు చికెన్ వేస్ట్ కంటే మీ జీవితాలు వేస్టు.మీరు మున్సిపాలిలో చేసిన అవినీతి వనపర్తి మున్సిపాలిటీలో ఏ గోడ నైనా అడుగుతే చెబుతుంది మరోసారి చెబుతున్న మీ బతుకులు కుక్కల కన్నా పందుల కన్నా చికెన్ వేస్టేజ్ కన్నా మీ బతుకులు వేస్ట్. దమ్ముంటే మా ఎమ్మెల్యే మెగా రెడ్డి గతంలోనే అభివృద్ధి పైన శ్వేత పత్రం విడుదల చేసి మిమ్మల్ని మీ నాయకులని చర్చలకు రమ్మని పిలచడం జరిగింది అయినా మీరు చర్చకు రాకుండా తోక ముడిచారు ఇప్పటికైనా మీకు దమ్ముంటే రాజీవ్ కి వస్తారా రాజా బంగ్లా ముందరికి వస్తారా మీరే చెప్పండి మీ మాజీ మంత్రి ని తీసుకువచ్చి శ్వేతా ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేద్దాం 10 సంవత్సరాల మీ చేసిన అభివృద్ధి పైన మా ఎమ్మెల్యే మెగా రెడ్డి చేసిన రెండేళ్ల అభివృద్ధి పైన చర్చకు సిద్ధంగా ఉన్నారా.

## మీర్ పేట మర్డర్ కేసులో కొత్త ట్విస్టులు

**హైదరాబాద్ :** మీర్పేట్‌లో ఈఏడాది జనవరిలో జరిగిన హత్య గతంలో ఎన్నడూ లేనంతగా టెర్రర్ పుట్టించింది. హత్య కేసులలో మీర్పేట్ కుక్కర్ హత్య వేరు అనేంతలా అత్యంత దారుణంగా భార్యను చంపిన తీరు, తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ ఒక్కరూ ఉలిక్కిపడేలా చేసింది. మాజీ ఆర్మీ ఉద్యోగి పుట్టా గురుమూర్తి , తన భార్య మాధవిని పక్కా ప్లాన్ తో హత్య చేయడమేకాదు, ఏకంగా పోలీసులకు సవాలు విసిరేలా ఆధారా?లు సైతం మాయం చేసిన తీరు క్రైమ్ కేసులు చేధించిన ఉద్దండులకే మతిపోయేలా చేసింది. ఇంతలా సంచలనం సృష్టించిన మీర్పేట్ గురుమూర్తి కేసులో తా?జాగా ఊహించని ట్విస్ట్ వెలుగు చూసింది.భార్యను దారుణంగా చంపడానికి భార్య, భర్తల మధ్య గొడవలు, మనస్పర్ధలు, పుట్టింటికి వెళుతుందనే ఆగ్రహం, ఇలా ఇవన్నీ కారణాలని ఇప్పటి వరకూ అంతా అనుకున్నారు. కానీ వీటిని మించిన ప్రేమాయణం, మరదలితో సాగించిన అక్రమసంబధమే కారణమనే వార్తలు తాజాగా సోషల్ మీడియాలో, కొన్ని మీడియా ఛానళ్లలో చక్కర్లు కొడుతున్నాయి.నిందితుడు పుట్టా గురుమూర్తి , తన మరదలితో గత కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, ఈ విషయం భార్య మాధవికి తెలియడంతో నిలదీసిందని, ఇదే విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులతో చెప్పడంతో గురుమూర్తిని హెచ్చరించారని మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఊరు పెద్దల్లో పంచాయితీ పెట్టినా గురుమూర్తి తీరు మారలేదనే, మరదలి కోసమే భార్యను కిరాతకంగా చంపాడనే వార్తలు , వీడియో కథనాలు మీడియాలో సంచలనంగా మారాయి. ఇంట్లో ఎవరూ చెప్పినా వినకుండా మరదలితో ప్రేమాయణం కొనసాగిస్తున్న గురుమూర్తికి , ఇదే విషయంపై తరుచూ భార్య మాధవితో గొడవలు పడేవాడని, మరదలితో ప్రేమాయణం ఇంట్లో అందరికీ చెప్పి తనను అల్లరి చేస్తోందని భార్య మాధవిపై కక్ష పెంచుకుని అత్యంత దారుణంగా చంపాడనే ట్విస్ట్ పెను దుమారం రేపుతోంది.అయితే ఈ వార్తలను మీర్పేట్ పోలీసులు ఖండిస్తున్నారు. ఏడాది జనవరి నెలలో సంక్రాంతి సెలవులకు పిల్లలను బంధువుల ఇంటికి పంపి,. ఇంట్లో పిల్లలు లేని సమయంలో కావాలనే భార్య మాధవితో గొడవడి,గొంతు నులిమి ఆమె ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆధారాలు దొరకకుండా మాయం చేసేందుకు భార్య శరీరాన్ని ముక్కలుగా కట్ చేసి , కుక్కర్ లో ఉడబెట్టాడు.ఇలా ఎముకలను సైతం గ్రైండర్ చేసి, సమీపంలోని చెరువులో కలిపేశాడు. దుర్వాసన రాకుండా రూమ్ స్ప్రే కొట్టి, ఏం తెలియనట్లుగా సైలెంట్ అయ్యాడు.అమ్మ ఏమైయ్యిందని అడుగుతున్న పిల్లలకు కట్టుకథలు చెప్పాడు. మాధవి తల్లిదండ్రులకు అనుమానం రావడంతో మీర్పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఒళ్లు గగుర్పొడిచే సీన్ బయటపడింది.

**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం: మీర్పేట్ పోలీస్టేషన్**

ఎలక్ట్రానిక్ మీడియా, పాత్రికేయ, మీడియా మిత్రులకు ఓ విన్నపము ఏంటంటే.. గురుమూర్తికేసుకు సంబంధించిన విషయంలో పలు మీడియాలలో వస్తున్న కథనాలకుకు సంబంధించిన విషయం పూర్తిగా అవాస్తవమైనది. గురుమూర్తి కేసు హానరబుల్ కోర్టులో ట్రైల్ అవుతున్నది. ఈ సమయంలో ఇలాంటి అవాస్తవమైన విషయాలను ప్రచారములోకి తీసుకురావడం వల్ల బాధితురాలు కుటుంబం చాలా ఆవేదనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. దయచేసి గురుమూర్తి కేసులో తాజా?గా మీడియాలో వస్తున్న ప్రచారాలను నమ్మవద్దు. అలాగే మీడియాలో వాటిని వేయవద్దు. అలా తప్పుడు ప్రచారం ప్రసారం లేదా ప్రచురించడం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## శనీ, మంగళవారాల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన హైదరాబాద్ సీపీ సజ్జనార్

**హైదరాబాద్ :** ప్రతీ శని, మంగళ వారాల్లో.. సిటీ లోని కాలనీల్లో సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని సీపీ సజ్జనార్ అన్నారు. అవగాహన తోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చు. హైదరాబాద్ నగరంలో రోజుకు కోటి రూపాయల సైబర్ మోసం జరుగుతోంది. సైబర్ క్రైమ్స్ పెద్ద సవాల్ గా మారింది. భయాన్ని, ఆశ ను టార్గెట్ గా చేసుకుంటారు సైబర్ నేరగాళ్లు. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కేసులు ఇటీవల ఎక్కువయ్యాయి. ఎలాంటి అనుమానిత కాల్స్ వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వండి.. లేదా 1930 కి కాల్ చేయండని అన్నారు. ఏపీకే ఫైల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగలను టార్గెట్ చేస్తుంటారు సైబర్ నేరగాళ్లు. గిఫ్ట్ లు, కూపన్లు, వోచర్లు, ఫెస్టివల్ ఆఫర్లు అంటూ ట్రాప్ చేసేందుకు ప్రయత్నిస్తుంటారు.. అప్రమత్తంగా ఉండండని అన్నారు.

## పార్టీని సంస్థాగంతగా బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు

**హైదరాబాద్ :** మాజీ సిఎం కెసిఆర్ నదుల అనుసంధానం పేరుతో ఎపి జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆరోపణ చేశారు. తెలంగాణ నుంచి 8 మంది బిజెపి ఎంపిలు ఉన్నా.. నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్, బిజెపిని సమాజం ముందు దోషిగా బిఆర్ఎస్ నిలబెడతామన్నారు. బిఆర్ఎస్ ప్రక్షాలళన పైనా కెసిఆర్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగంతగా బలోపేతం చేసేందుకు కెసిఆర్ ప్రణాళికలు వేయనున్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ కు రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం బిఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కెసిఆర్ సమరశంఖం పూరించనున్నారు. మరో ప్రజా ఉద్యమంపై కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నెల 27 లేదా 28న పాలమూరు జిల్లాలో కెసిఆర్ పర్యటన చేయనున్నారు. నదీ జలాల పరిరక్షణ లక్ష్యంగా కెసిఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో 45 టిఎంసిలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందని బిఆర్ఎస్ తెలిపింది.

## శ్రీ వాసవి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి :** పూరిశెట్టి సురేష్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు.శనివారం రోజు మధ్యాహ్నంవనపర్తి జిల్లా, కలెక్టర్ ఛాంబర్ లో శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మల్టీ కలర్ లో మంచిగా ముద్రించినందుకు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి చేపట్టే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వారు చేసే సేవా కార్యక్రమాల్లో నేను కూడా పాలుపంచుకుంటానని నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు భానూరు నాగేంద్రం మారం బాలీశ్వరయ్య పూరి బాలరాజు స్వామి నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు

**పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజీ నరేగా) పథకాన్ని రద్దు చేసి వీబీ - జీ - రామ్ - జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఓఉ రోడ్ లోని గాంధీజీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ధర్నా ను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ?? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బి జే పి ప్రభుత్వ అంతిమ లక్ష్యం . బిల్లు కేవలం పేరు మార్పు కోసం చేసింది కాదు . బి జే పి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో పథకాలు తీసుకొస్తూ,చేసేవి మాత్రం దెయ్యాల పనులు. బి జే పి ప్రభుత్వం పథకాలలో గాంధీ, నెహ్రూ ల పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల్లో నుంచి వారిని వేరు చేయలేరు. ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాల, స్థానిక సంస్థల హక్కులను హరించడమే బి జే పి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం . గతంలో కేంద్రం 90%,రాష్ట్రాలు 10% నిధులు భరిస్తే ఈ కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి వస్తుంది. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని పాత పథకాన్ని, మహాత్మా గాంధీ గారి పేరుతోనే కొనసాగించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుల వారితో పాటు గౌరవ మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,